కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ సోమవారం 14 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 7 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఐదు లక్షల ఇళ్లకు అనుతులు ఇచ్చిన టీడీపీ



2

## నేడు ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల



2

# సామాన్యుడి భాషలో... భూ భారతి

## నేటి నుండి మూడు మండలాలలో పైలట్ ప్రాజెక్టు



- జూన్ రెండవ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- భద్రతాపరంగా సమస్యలు రాకుండా అమలు
- రానున్న ఎన్నికలకు రెఫరండంగా మారనున్న భూ భారతి
- మే నెలలో గ్రామ పరిపాలనాధికారుల నియామకం
- భూ భారతి కనీసం 100 ఏళ్ల పాటు ఉంటుంది
- భూ భారతి పోర్టల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ ఏప్రిల్ 13 (నిఘా న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా మూడు మండలాల్లో అమలుచేయనున్న / సమావేశం నిర్వహించారు. ఈ మేరకు భూ భారతి పోర్టల్ సోమవారం జాతికి అంకిత మివ్వనున్నట్లు తెలిపారు. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూ భారతి పోర్టల్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. భూ భారతి కనీసం 100 ఏళ్ల పాటు ఉంటుందని ఆకాంక్షించారు. అత్యాధునికంగా భూ భారతి వెబ్‌సైట్ ఉండాలని, భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భూభారతి నిర్వహణను మంచి విశ్వసనీయత కల్గిన సంస్థకు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీసీఎల్ఏ ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్, సీఎం ఓఎస్డీ, రెవెన్యూశాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ ..మిగతా 2లో



## అనకాపల్లి ప్రమాదంలో... ఎనిమిది మంది మృతి

### కోటవురట్ల బాణాసంచా పేలుళ్లపై పవన్ దిగ్భ్రాంతి
### మృతుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్ గ్రేషియా
### ఏపీ హోమ్ మంత్రి వంగలపూడి

**అనకాపల్లి ఏప్రిల్ 13 (నిఘా న్యూస్)** కోటవురట్ల బాణాసంచా ప్రమాదం పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హోం మంత్రి అనిత తో పవన్ కళ్యాణ్ ఫోన్లో మాట్లాడారు. ప్రమాద వివరాలు క్షతగాత్రుల పరిస్థితిపై పవన్ ఆరా తీశారు. మరోపక్క ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది ఐదుగురు స్పాట్ లోనే చనిపోగాముగ్గురు చికిత్స పొందుతూ మరణించారు. గాయపడిన వారికి కేజీహెచ్ లో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి 15 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని హోం మంత్రి అనిత ప్రకటించారు. బాధితుల కుటుంబాలు ధైర్యంగా ఉండాలని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## రణరంగమైన పశ్చిమ బెంగాల్



### అల్లర్లలో ముగ్గురు మృతి, 150 మంది అరెస్ట్

**ముర్షిదాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్)** పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ రణరంగమైంది. ముర్షిదాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వక్ఫ్ అమెండ్‌మెంట్ యాక్ట్‌ను వ్యతిరేకిస్తూ ముస్లిం ఆందోళనకారులు చేపట్టిన నిరసన హింసకు దారితీసింది. ఈ విధ్వంసకాండలో ఇప్పటివరకు ముగ్గురు ప్రాణాలు ..మిగతా 2లో

## మోసగాడిని నమ్మి... తెలంగాణ ఆగమైంది



మల్కాజ్గిరిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు

2

## కాల్పులు విరమించి... శాంతిని నెలకొల్పండి

- ఇరు వర్గాల ఘర్షణలో ఆదివాసీలు బలవుతున్నారు
- పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పీస్ కమిటీ
- మోదీ, అమిత్ షాలకు కమిటీ అధ్యక్షులు
- జస్టిస్ చంద్ర కుమార్ లేఖ



**హైదరాబాద్ ఏప్రిల్ 13 (నిఘా న్యూస్)** గత కొంతకాలం నుంచి వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో ఎందరో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఇకనైనా కాల్పుల విరమణ, శాంతి చర్చలు చేపడితే మంచిదని శాంతి చర్చల కమిటీ భావిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వము, కమ్యూనిస్టు పార్టీ అఫ్ ఇండియా - మావోయిస్టు పార్టి మధ్యన కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం జోక్యం చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాలకు లేఖలు ..మిగతా 2లో



## త్వరలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు

- జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం నియామక పత్రాలు
- తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం
- గత పదేళ్లలో బీఆర్ఎస్ సన్న బియ్యం సంగీతాన్ని వినిపించారు
- సన్న బియ్యంతో 3.10 కోట్ల మందికి లబ్ధి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

2

## పండగ పూట 30 మందిని బలి తీసుకున్న రష్యా

- ఉగ్రవాదిలా రష్యా.. జెలెన్‌స్కీ ఫైర్
- 83 మందికి పైగా గాయపడినట్టు వెల్లడి
- తీవ్రంగా ఖండించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



2

## ఎన్ఐఏ విచారణలో ముంబై పేలుళ్ల నిందితుడు

అధికారుల ముందు కోరికల చిట్టా ఉంచిన రాణా




2

## 30 రోజుల్లో దేశం విడిచి వెళ్లిపోండి

- విదేశీయులకు అమెరికా వార్నింగ్
- అవసరమైతే ఫ్లైట్ టికెట్లపై రాయితీ ఇస్తామని వెల్లడి
- అక్రమ నివాసితులకు అమెరికా మరోసారి హెచ్చరిక



2

# నేడు ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల

హైదరాబాద్ ఏప్రిల్ 13 (నిఘా న్యూస్): ఎస్సీ వర్గీకరణకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం జీవో విడుదల చేసేందుకు సిద్ధమైంది. మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణపై సబ్ కమిటీ సమావేశం కానుంది. అనంతరం జీవో విడుదల చేసి సీఎం రేవంత్ రెడ్డికి తొలి కాపీని అందించనుంది. ఈ కమిటీలో మంత్రులు దామోదర, పొన్నం, సీతక్క సహా పలువురు అధికారులు ఉన్నారు.

# మోసగాడిని నమ్మి... తెలంగాణ ఆగమైంది

మల్కాజ్గిరి ఏప్రిల్ 13 (నిఘా న్యూస్) తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మిన ఫలితంగా తీవ్రంగా మోసపోయారని, రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి చెప్పిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసంబద్ధ హామీల వలన ప్రజల జీవితాలు సంక్షోభంలో పడినట్టు పేర్కొన్నారు. "ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు, కానీ పదేపదే మోసపోతే అది మన తప్పవుతుంది. కాబట్టి ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ ను తిప్పికొట్టాలని ప్రజలను హెచ్చరించారు.

### కాంగ్రెస్‌ను తిరస్కరించండి

జిహెచ్ఎంసితో పాటు రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ను తిరస్కరించండి" అంటూ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం దారుణంగా వెనుకబడుతున్నా, ఒక్క రేవంత్ రెడ్డియే ఆనందంగా ఉన్నట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. రేవంత్ పాలన వలన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారు. ఇక ప్రజల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇది వాళ్ల విఫల పాలన ఫలితమే అని అన్నారు.

మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తారని కేటీఆర్ ప్రశంసించారు. "డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే, మంచి మార్పు సాధ్యమవుతుందని ఆయన నిరూపించారన్నారు.

### నలుగురికి భరోసానిచ్చేది బీఆర్ఎస్

ఎన్నిక ఏదైనా, సందర్భం ఏదైనా ఈసారి ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఆత్మ, తెలంగాణ స్వాభిమానం కాపాడాలంటే, భరోసా నలుగురికీ కలిగించగల పార్టీ ఒక్కటే ఉంది అది భారత రాష్ట్ర సమితి అని పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాల విజయవంతానికి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 27న పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం. ఒక పార్టీగా 25 సంవత్సరాల ప్రయాణం ఎలాంటి మైలురాయో ప్రతి కార్యకర్తకు అర్థమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో రెండవ ఘనత సాధించిన పార్టీగా మనకు గర్వం అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నేతలు కేటీఆర్ సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు.

# కాల్పులు విరమించి... శాంతిని నెలకొల్పండి

మొదటి పేజీ తరువాయి...

రాసింది. ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాల్సిన ఆవశ్యకత పేర్కొంటూ పీస్ డైలాగ్ కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్ర కుమార్ ఆదివారం ప్రధాని మోదీ, అమిత్ షాకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

### శాంతి చర్చల కమిటీ రాసిన లేఖలో ఏముందంటే

'మేము పీస్ డైలాగ్ కమిటీ బాధ్యులము. ఈ కమిటీ పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది. సిపిఐ – (మావోయిస్టు) పార్టీ, కేంద్ర ప్రభుత్వము మధ్యన కాల్పుల విరమణ – శాంతి చర్చల స్థాపన కోసం ఏర్పాటు అయింది పీస్ డైలాగ్ కమిటీ. ఇరు పక్షాల మధ్య శాంతియుత చర్చలను సులభతరం చేయడంకోసం, కాల్పుల విరమణను ప్రోత్సహించడం, హింసను అంతం చేయడానికి స్థిరమైన పరిష్కారాలను కనుక్కోవడం, ఇరు పక్షాలకు సూచనలు చేయటం కమిటీ ముఖ్య ఉద్దేశం. ఈ కమిటీలో సమాజంలోని వివిధ వర్గాల నుండి న్యాయ కోవిదులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు , మానవ హక్కుల నిపుణులు, జర్నలిస్టులు, ప్రజా నాయకులు భాగస్వాములుగా ఉన్నారు. మధ్య భారతదేశములో మావోయిస్టు పార్టీ సాయుధులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధులకు మధ్య జరుగుతున్న హింసా విధానాలకు సామాన్య ప్రజలు, ఆదివాసీలు జీవించే హక్కును కోల్పోతున్నారు. నిత్యం ఆయా ప్రాంతాలలో నెత్తుటి మధ్యలోనే ప్రజలు జీవిస్తున్నారు అని పత్రికలలో వస్తున్న వార్తలు చూసి మేము కలవరపడుతున్నాం. ఇద్దరి హింసా విధానాల ఫలితముగా మహిళలు, పిల్లలు, యువత భయబ్రాంతులకు గురవుతున్నారు. గ్రామాలు, గూడేలు వదిలి తరలివెళుతున్నారని వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వాలు, రాజ్యాంగములో చెప్పిన విధంగా సంక్షేమ రాజ్యము ఏర్పాటు చేయుటకు సరియైన, తగినటువంటి వాతావరణం రోజురోజుకూ సమాజంలో క్షిణిస్తోందని ఆందోళన చెందుతున్నాము.

మావోయిస్టు పార్టీ గెరిల్లాలు, ప్రభుత్వ బలగాల మధ్య జరుగుతున్న ఘర్షణను నివారించడానికి కాల్పుల విరమణ – శాంతి చర్చలు ఒక్కటే మార్గం అని ప్రజాస్వామిక వాదులముగా భావిస్తున్నాము. ఇరు పక్షాల మధ్య జరుగుతున్న ఈ సాయుధ సంఘర్షణ దేశంలోని అనేక ప్రాంతాలలో అశాంతి, మరియు ప్రాణనష్టానికి కారణమవుతోంది. మహిళలు మానభంగాలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు తల్లి తండ్రులను కోల్పోతున్నారు, గిరిజన సముదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పెద్దఎత్తున మానవ హక్కులకు విఘాతము కలుగుతున్నది, ఈ హింసా విధానాలు సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీస్తూ, అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నది.

ఈ పరిస్థితుల దృష్ట్యా, భారత రాజ్యాంగం కల్పిస్తున్న సంక్షేమ రాజ్య స్థాపన కోసం మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని, దేశంలో రగులుతున్న హింసను, వాటి పరిణామాలను, పరిస్థితులను చక్కపెట్టాలని కోరుతున్నాం. ఇరు పక్షాలు కాల్పుల విరమణకు పూనుకునే విధంగా, ఇరు పక్షాలు శాంతి చర్చల వైపు ప్రయాణించే వాతావరణాన్ని కల్పించుటకోసం, ఈ దేశ భవిష్యత్తు కోసం మీ జోక్యం తక్షణావసరం ఉందని మీరు భావించాలి. దీనికి మీరు సానుకూలముగా స్పందిస్తారని ఆశిస్తున్నాం' అని పీస్ డైలాగ్ కమిటీ లేఖలో పేర్కొంది.

| | |
|---|---|
| ప్రతాప్ రెడ్డి | బాల కిషన్ రావు |
| జయ వింద్యాల | ప్రొ వినాయక్ రెడ్డి |
| ప్రొ అన్వర్ ఖాన్ | ప్రొ హరగోపాల్ |
| జంపన్న | సోమ రామమూర్తి |
| అజయ్ బాల్నే | దుర్గా ప్రసాద్ |
| డా. తిరుపతి | రహమాన్ జనం సాక్షి |
| అత్రం భుజంగరావు | వెంకన్న అడ్వకేట్ |
| చెరుకు సుధాకర్ | |

# త్వరలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు



మధిర,ఏప్రిల్ 13(నిఘా న్యూస్) సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని,పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఆయన మధిర మండలం, మధిర మున్సిపాలిటీలో వందల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన తదుపరి తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.గత పాలకులు 8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగిస్తే వాటన్నిటినీ సరి చేసుకుంటూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయడం లేదు అన్నారు. గత పాలకులకు ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పది సంవత్సరాలపాటు సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప గింజ కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. పేద వర్గాలకు సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా జరగడం లేదు అన్నారు.సన్న బియ్యంతో తినాలని ఆశగా ఎదురు చూసే వారికి గత ఉగాది నుంచి రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు, 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఇవే కాకుండా కొత్తగా రాబోతున్న రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో ఒక కోటి రేషన్ కార్డు దారులకు, 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, అంకిత భావాన్ని ఈ పథకం తెలియజేస్తుందని అన్నారు. కనీ వినీ ఎరుగని గొప్ప కార్యక్రమానికి రాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని తెలిపారు. గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గింజను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రజలను ఈ సందర్భంగా కోరారు.రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడమే కాదు సన్నధాన్యం సాగు చేసే రైతులకు మరోవైపు బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. సన్న ధాన్యం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 2,675 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రైతు రుణమాఫీ కోసం 21 వేల కోట్లు, రైతు భరోసా కు 18 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా 2,675 కోట్లు, వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ కోసం 12,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు. ఇవన్నీ చేపడుతూ తిరిగి పేదలకు సన్న బియ్యం అందించేందుకు 13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు.నియామకాల కోసం కోరి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని యువకులు సాధించుకున్నారూ. వారి కలలు నిజం చేసే క్రమంలో ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసాం, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగాలు రాక మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట కొత్త స్వయం ఉపాధి పథకాలను చేపట్టినట్టు తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటన నాటి నుంచి సాంక్షన్ లెటర్ ఇచ్చేవరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు.వరుస సెలవులు, వివిధ వర్గాల విజ్ఞప్తి మేరకు రాజీవ్ యువ వికాసం గడువును ఏప్రిల్ 14 వరకు పెంచామని, మండల, జిల్లాస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ఎప్పటి వరకు ముందే ప్రకటించినట్టు తెలిపారు. జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రకటించిన క్యాలెండర్ ను తూచా తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం కింద ఎంచుకున్న పథకానికి కనీసం మూడు రోజుల నుంచి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం, తదుపరి గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్టు డిప్యూటీ సీఎం వివరించారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు చైర్మన్ నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# 30 రోజుల్లో... దేశం విడిచి వెళ్లిపోండి

న్యూయార్క్ ఏప్రిల్ 13 (నిఘా న్యూస్) అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారు తక్షణమే స్వతహాగా దేశం విడిచిపెట్టి వెళ్లాలని ఆ దేశం మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. విమాన టికెట్ సొమ్మును భరించలేకపోతే రాయితీ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపింది. అమెరికాలో 30 రోజులకు మించి ఎక్కువకాలం నివసిస్తున్న విదేశీయులు తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు. అందుకే అక్రమంగా అమెరికాలో నివసిస్తున్న వారు స్వతహాగా దేశం విడిచిపెట్టాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఎక్స్‌లో సందేశం ఉంచింది. 500 డాలర్ల వరకు అమెరికాను వీడటమే ఉత్తమమైన మార్గమని తెలిపింది. సామాను సర్దుకొని విమానం ఎక్కాలని, ఎటువంటి నేర నేపథ్యం లేకపోతే అమెరికాలో సంపాదించుకొన్న సొమ్మును దాచుకొని బయల్దేరాలని హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది. ఇలాంటి వారు విమాన టికెట్ సొమ్మును భరించలేకపోతే రాయితీ ఇచ్చేందుకు అమెరికా ఏర్పాట్లు చేసింది. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని అమెరికా పేర్కొంది. అంతేకాకుండా ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్క రోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు జరిమానా, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని. వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది.

### వారిపై ఈ ప్రభావం పడదట

ఈ నిర్ణయం నేరుగా హెచ్1బీ, విద్యార్థి పర్మిట్లపై ఉండేవారికి వర్తించదు. కానీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో ఉండిపోయే వారిపై మాత్రం దీనిని కచ్చితంగా అమలు చేయనున్నారు. ఎవరైనా హెచ్1బీ వీసాపై వచ్చి ఉద్యోగం కోల్పోతే వారు నిర్ణీత సమయం దాటి అమెరికాలో ఉంటే మాత్రం చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. విద్యార్థి, హెచ్1బీ వీసాదారులు అమెరికా చట్టాలు సూచించిన అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

# ఐదులక్షల ఇళ్లకు అనుతులు ఇచ్చిన టీడీపీ

హైదరాబాద్ ఏప్రిల్ 13 (నిఘా న్యూస్) తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న 1.18 లక్షల ఇళ్లను జూన్ 12 నాటికి పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు గడువు నిర్దేశించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కానున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

### ఐదు లక్షల ఇళ్లకు అనుమతులు

గృహ సముదాయాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించి, గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని సీఎం గతంలోనే ఆదేశించారు. 'పేదలకు మంచి ఇళ్లు కట్టించి ఇవ్వాలని సదుద్దేశంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇతర దేశాల్లోనూ పలు నమూనాలు పరిశీలించి 2014-19 మధ్య టిడ్కో ఇళ్లను ప్రారంభించింది. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి 7,01,481 గృహాలు మంజూరు చేయగారాష్ట్ర ప్రభుత్వం మారడంతో 4,54,706 ఇళ్లకు టెండర్లు పిలిచి, 300, 365, 430 చ.అడుగుల విస్తీర్ణం చొప్పున విభజించి, 3,13,832 ఇళ్ల పనుల్ని ప్రారంభించింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం తన వాటాగా రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు అందించగా మౌలిక సదుపాయాల కల్పనకు ఒక్కో ఇంటికి రూ.90 వేల చొప్పున ఖర్చు చేశారు. మొత్తం రూ.38 వేల కోట్లతో 7,01,481 గృహాల్ని పూర్తిచేసేలా అప్పట్లో ప్రణాళిక రూపొందించగా ఆ తర్వాత 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారిపోయి వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చింది. టీడీపీ చేపట్టిన ఇళ్లను గాలికొదిలేసిన నూతన ప్రభుత్వం పూర్తయిన ఇళ్లకు మాత్రం పార్టీ రంగులు వేసింది. దాదాపు 2.16 లక్షల గృహాలు మినహా మిగతావన్నీ రద్దు చేసి పేదల సొంతింటి కలపై నీళ్లు చల్లింది. తాజాగా కూటమి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల విషయమై ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంకర్ల నోటీసుల నేపథ్యంలో లబ్ధిదారుల ఆవేదనను గుర్తించిన ప్రభుత్వం వెంటనే నిధుల విడుదలకు ఆదేశించింది. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు.. జగన్ ప్రభుత్వం చేపట్టిన 2.16 లక్షల గృహాల్లో 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 77 వేల గృహాల్ని దాదాపు పూర్తిచేశామని మంత్రి నారాయణ వెల్లడించారు. మరో 64 వేల ఇళ్లు 50 - 75శాతం మేర పూర్తికాగా, ఇంకో 49 వేల గృహాలు 25 - 50శాతం వరకు, 1.20 లక్షల ఇళ్లు 25శాతం లోపు నిర్మాణ దశలో ఉన్నాయని మంత్రి వివరించారు. గత ఐదేళ్లలో నిర్మాణాలన్నీ పూర్తయ్యే అవకాశం ఉన్నా వైఎస్సార్సీపీ ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. నిర్మాణాలు పునఃప్రారంభించాలంటే రూ.7,517 కోట్లు అవసరమని, పైగా జగన్ ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట రుణాలు తీసుకొని ఇతర అవసరాలకు మళ్లించిందని పేర్కొన్నారు. రుణ మారిటోరియం గడువు పూర్తి కావడంతో బ్యాంకులు వాయిదాలు చెల్లించాలని లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నాయని, పేదల బ్యాంకు ఖాతాలు ఎన్‌పీఏలుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. తాజా పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించడంతో పేదల బ్యాంకు ఖాతాలు ఎన్‌పీఏ కాకుండా రూ.102 కోట్ల విడుదలకు అంగీకరించారని వెల్లడించారు.



# సామాన్యుడి భాషలో... భూ భారతి

పాల్గొన్నారు. ఎన్నికలకు భూ భారతి రెఫరెండంగా మారుతుందని పేర్కొన్నారు. సోమవారం ముందుగా మూడు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలు కానుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలవుతుందని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికలకు భూ భారతి రిఫరెండం అవుతుందని అన్నారు. మే నెల మొదటి వారంలో గ్రామ పరిపాలనాధికారుల నియామకం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు..

# రణరంగమైన పశ్చిమ బెంగాల్

మొదటి పేజీ తరువాయి...

కోల్పోయారు. దాంతో పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పశ్చిమ బెంగాల్ పోలీసులు అల్లర్ల కేసులో 150 మందిని అరెస్ట్ చేశారు.

పార్లమెంట్‌లో వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు ఆమోదం పొందినప్పటి నుండే ముర్షిదాబాద్ జిల్లాలో ఆ బిల్లును వ్యతిరేకిస్తూ ఆందోళనలు జరుగుతున్నాయి. ఆ బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొంది, చట్టరూపం దాల్చడంతో ఆ ఆందోళనలు కాస్త అల్లర్లకు దారితీశాయి. సూతి, ధులియన్, శంషేర్ గంజ్, జంగీపూర్ ప్రాంతాల్లో అల్లర్ల ప్రభావం ఎక్కువగా కనిపించింది. అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో పరిస్థితి చేయిదాటి పోకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు కర్ఫ్యూ విధించారు.

కేంద్రంపై విమర్శలు ఎక్కుపెట్టిన మమతా బెనర్జి

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జి ఈ అల్లర్లపై స్పందించారు. అల్లర్ల వెనుకున్న వారే ఈ హింసకు పాల్పడుతున్నారని మమత ఆరోపించారు. ఈ వివాదాస్పద చట్టాన్ని తీసుకొచ్చింది కేంద్రమే కానీ రాష్ట్ర ప్రభుత్వం కాదని అభిప్రాయపడ్డారు. తమ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ వివాదాస్పద చట్టానికి మద్దతు ఇవ్వడం లేదని అన్నారు.

చూస్తూ ఊరుకోలేం – పశ్చిమ బెంగాల్ హై కోర్టు

పశ్చిమ బెంగాల్ లో అల్లర్లపై ఆ రాష్ట్ర హై కోర్టు మండిపడింది. పరిస్థితి మరీ భయంకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేసిన హై కోర్టు, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే మూగ సాక్షిలా చూస్తూ ఊరుకోలేం అని వ్యాఖ్యానించింది. శాంతి భద్రతలను అదుపులోకి తీసుకొచ్చేందుకు వెంటనే కేంద్ర బలగాలను రంగంలోకి దింపాల్సిందిగా పశ్చిమ బెంగాల్ హై కోర్టు ఆదేశించింది.

హై కోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ముర్షిదాబాద్ జిల్లాలో శనివారం నాలుగు సెంట్రల్ ఫోర్సెస్ బలగాలను మోహరించింది. ఆదివారం మరో 5 బీఎస్ఎఫ్ బలగాలు రంగంలోకి దిగాయి.

# ఎన్ఐఏ విచారణలో ముంబై పేలుళ్ల నిందితుడు

## అధికారుల ముందు కోరికల చిట్టా ఉంచిన రాణా

న్యూఢిల్లీ ఏప్రిల్ 13 (నిఘా న్యూస్) ఉగ్రదాడుల కుట్రదారుడైన తహవూర్ హుస్సేన్ రాణాజాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్నాడు. 24 గంటల నిఘా నీడలో ఉన్న రాణా తనకు కొన్ని వస్తువులు కావాలని అధికారులను కోరాడు. ముఖ్యంగా ఖురాన్ , పెన్ను, పేపర్ వంటి ఇవ్వాలని అధికారులను అభ్యర్థించాడు. అతడికి అవసరమైన సమాచారాన్ని సేకరించడానికి ఇవి ఉపయోగపడతాయని చెప్పినప్పటికీ, ఖురాన్ ని నమాజ్ కోసం ఉపయోగించాడని అధికారులు తెలిపారు.

అవసరమైన వస్తువులను అతడికి అందించనప్పటికీ రాణా ప్రతీ చర్యను సునిశితంగా గమనిస్తున్నారు. అతడు రోజుకు ఐదుసార్లు నమాజ్ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.కాగా, ముంబయి దాడుల ప్రధాన నిందితుడు డేవిడ్ కోల్మన్ హెడ్లీ అలియాస్ దావూద్ గిలానీతో పెద్ద సంఖ్యలో జరిగిన ఫోన్ కాల్స్ డేటా సహా దర్యాప్తు సంస్థ సేకరించిన వివిధ సాక్ష్యాల ఆధారంగా ఈ విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. తహవూర్ రాణాకు పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ అధికారులతో అనుమానాస్పద సంబంధాలు, దాడులకు పాల్పడిన ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబాతో అతడి అనుబంధంపై ప్రశ్నిస్తున్నారు. ముంబయిలో పనిచేయని ఇమ్మిగ్రేషన్ కార్యాలయాన్ని నిర్వహించడానికి నిధులను ఎలా సమకూర్చాడనే దానిపై ఎన్ఐఏ విచారణ జరుపుతుంది. 2006,-2009 మధ్య డేవిడ్ కోల్మన్ హెడ్లీ నిఘా కార్యకలాపాలకు ఇది ఓ కేంద్రంగా ఉంది. పాకిస్థాన్ హ్యాండ్లర్లతో అతడి సమావేశాలు, మెయిల్ సంభాషణల గురించి కూడా ఎన్ఐఏ అతడ్ని విచారిస్తోంది.

2005లో డేవిడ్ హెడ్లీని భారత్లో గూఢచర్యం నిర్వహించమని లష్కరే తొయిబా ఆదేశించినప్పటి నుంచి జరిగిన కుట్రను ఈ విచారణలో భాగంగా పరిశీలిస్తున్నారు. ముంబయి ఉగ్రదాడులు ప్రణాళికల గురించి తెలిసిన దుబాయ్లోని రహస్య సాక్షి సహా అతడు కలిసిన ఇతర వ్యక్తుల గురించి కూడా రాణాను ప్రశ్నించే అవకాశాలు కనపడుతున్నాయి.

దేశ ఆర్థిక రాజధానిలో దాడులకు కొన్ని రోజుల ముందు ఉత్తర, దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో రాణా ప్రయాణాలు కీలక ఆధారాలు అందజేస్తాయని ఎన్ఐఏ అధికారులు ఆశిస్తున్నారు. తహవూర్ రాణా 18 రోజుల పాటు ఎన్ఐఏ కస్టడీలో ఉంటాడు. ఆ దాడుల్లో మొత్తం 166 మంది మరణించారు.. 238 మందికి పైగా గాయపడ్డారు' అని శుక్రవారం తెల్లవారుజామున కోర్టు తీర్పు వెలువరించిన వెంటనే దర్యాప్తు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

# పండగ పూట 30 మందిని బలి తీసుకున్న రష్యా

## ఉగ్రవాదిలా రష్యాలని జెలెన్‌స్కీ ఫైర్
## 83 మందికి పైగా గాయపడినట్టు వెల్లడి
## తీవ్రంగా ఖండించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

ఉక్రెయిన్ ఏప్రిల్ 13 రాష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు అమెరికా, ఐరోపా దేశాలు యత్నిస్తున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. సుమీ నగరంపై రష్యా జరిపిన క్షిపణి దాడుల్లో 30 మందికి పైగా మృతి చెందారని అధికారులు వెల్లడించారు. 83 మందికి పైగా గాయపడినట్టు చెప్పారు. పామ్ సండే పండగ సందర్భంగా స్థానికులంతా ఒకచోట చేరిన వేళ రష్యా రెండు క్షిపణులతో దాడి చేసిందని ఆరోపించారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలంలో అగ్నిమాపక సిబ్బంది మంటలార్పుతున్నారు.

### అలా జరిగిన కొన్ని గంటలకే ఈ దాడులు



ఘటనాస్థలంలో మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలను ఉక్రెయిన్ విడుదల చేసింది. ఒకవైపు శిథిలాలు, భారీగా వెలువడుతున్న పొగ ఉండగా మరోవైపు జనం భయంతో పరుగులు తీస్తున్నట్టు ఉంది. విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడుల నిలిపివేతకు రెండు దేశాల మధ్య అమెరికా ఇంతకుముందు మధ్యవర్తిత్వం వహించింది. ఆ చర్చల సందర్భంగా తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించారని రష్యా, ఉక్రెయిన్ అగ్ర దౌత్యవేత్తలు పరస్పరం ఆరోపించుకున్నారు. ఆ తర్వాత కొన్ని గంటలకే ఈ దాడులు చోటుచేసుకున్నాయి.

### 'ఉగ్రవాదితో ఏ విధంగా వ్యవహరిస్తారో రష్యా పట్ల ద అటువంటి వైఖరి అవసరం'

మరోవైపు సుమీ నగరంపై దాడులను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. సాధారణ పౌరులను రష్యా లక్ష్యంగా చేసుకుందని, ఈ దాడుల్లో నివాస భవనాలు, విద్యాసంస్థలు, కార్లు వంటివి ధ్వంసమయ్యాయని మండిపడ్డారు. పదుల సంఖ్యలో పౌరులు మృతి చెందారని చెప్పారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాలని జెలెన్‌స్కీ కోరారు. మాస్కో విషయంలో చర్చలు ఎప్పుడూ క్షిపణులు, వైమానిక దాడులను నిలువరించలేక పోయాయని తెలిపారు. ఓ ఉగ్రవాదితో ఏ విధంగా వ్యవహరిస్తారో రష్యా పట్ల అటువంటి వైఖరి అవసరమన్నారు. రష్యాపై ఒత్తిడి లేకుండా శాంతి స్థాపన అసాధ్యమన్నారు. యుద్ధం ముగించేందుకు చర్చలు జరుగుతున్నప్పటి నుంచి రష్యా తమపై 70 క్షిపణులను, 2 వేల 200 పేలుడు డ్రోన్లను, 6 వేల బాంబులను ప్రయోగించిందని ఉక్రెయిన్ ఆరోపించింది.



ఈ నెల 20వ తేదీన తన కూతురు వివాహానికి రావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

*-ఉప్పల్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):*

## బీపి మండల్ కు భారతరత్న ప్రకటించాలి



**ముస్తాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలో బిసి నాయకుల ఆధ్వర్యంలో బీపి మండల్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బలహీనవర్గాలకు రిజర్వేషన్లు కల్పించినది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అందరికీ తెలిసిందే, కానీ అత్యధిక శాతంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు బిపి మండల్ (బిందేశ్వర్ ప్రసాద్ యాదవ్) కల్పించారని పేర్కొన్నారు. అందుచేత బిసి ల పితామహుడైన బీపి మండల్ కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాల్సిందిగా కోరుతూ వారి జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, బీసీటీఏ రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం యాదవ్ డిటిఎఫ్ మండల అధ్యక్షుడు అంజయ్య గౌడ్,జాతీయ బీసీ యువజన సంఘం కార్యదర్శి ఈడుగురాళ్ల సురేష్ గౌడ్ కట్టా నర్సింలు,జి.నర్సింలు,దేవయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు బయలుదేరిన అంజన్న స్వాములు



**నిజాంపేట్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కొత్తపల్లి లో హనుమాన్ జయంతి పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొండగట్టుకు బయలుదేరిన అంజన్న స్వాములు ఉదయం నుండి అంజన్న స్వామికి చంద్రం పెట్టి పాల అభిషేకం చేసి హారతి ఇవ్వడం జరిగింది. అనంతరం గురు స్వామి సాయిలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ రామ జయ రామ జయ జయ రామ అన్ని జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. హనుమాన్ హనుమాన్ మాలదారులు (41)వ రోజులు నిష్ట నియమాలతో భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్షలతో హనుమాన్ నామ స్మరణతో మాలాదారులు ఇరుముడితో అంజన్న స్వాములకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంజన్న స్వామికి పాడి పరిశ్రమ వ్యవసాయ పంటలు బాగా పండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని వేడుకుంటారు..

## ఉప్పల్ లో బిజెపి బస్తీ బాట

### కట్ట మైసమ్మ దేవాలయంలో స్వచ్ఛభారత్



**ఉప్పల్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ బీజేపీ ఆధ్యక్షులు మార్నేని ఫణేంద్ర ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బస్తి బాట కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి సుభాష్ రెడ్డి, మీసాల చంద్రయ్య, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు శిల్పా రెడ్డి, జిల్లా కో కన్వీనర్ పద్మయ్యలు హాజరై డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఉప్పల్ బాగాయత్ లోని బొప్పన్ చెరువు కట్టమైసమ్మ దేవాలయ ప్రాంగణం స్వచ్ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీజేపీ సీనియర్ నాయకులు శామీర్పేట్ ధర్మారెడ్డి, బలవంత చారి, తీగ విఠల్ రావు, చోలేటి బ్రహ్మచారి, ఈగ లక్ష్మణ్, పంజాల శ్రవణ్ గౌడ్, సుమన్ శర్మ, పద్మ, ఆడెపు రమేష్, పూనిందర్, విజయ్, మధుసూదన్ రెడ్డి, అభిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేతలు



**కారేపల్లి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బెల్ కంపెనీ డిజీఎం గుగులోత్ రవి నాయక్ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను ఆదివారం కొత్తగూడెం తన నివాసంలో కలిసి కనకదుర్గ అమ్మవారి ప్రసాదం అందచేశారు. అనంతరం మండలంలోని పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడ మోహన్ కృష్ణ, మామిళ్ల సూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఫీజులతో విద్యను బోధించండి




### జోషి విద్యానికేతన్ చిల్డ్రన్స్ గ్రౌండ్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**చిలుకా నగర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ లోని జోషి విద్యానికేతన్ స్కూల్ లో నూతన చిల్డ్రన్ గ్రౌండ్, స్పోర్ట్స్ అరేనా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోషి విద్యానికేతన్ స్కూల్ వారికి పిల్లలకు ఆట స్థలం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని పిల్లలకు చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత కల్పించాలని, జోషి విద్యానికేతన్ వారికి సీబీఎస్ఈ పర్మిషన్ రావడానికి అభినందిస్తున్నానని తెలుపుతూ, పేద ప్రజలకు మంచి చదువుని తక్కువ ఫీజులతో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి.జోషి, ప్రెసిడెంట్ జోషి ఎడ్యుకేషనల్ సొసైటీ, జగదీష్ జోషి, ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి డిస్టిక్ ప్రెసిడెంట్ చైర్మన్ జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ అరవింద్ జోషి, డైరెక్టర్ జోషి, ఎడ్యుకేషన్ సొసైటీ, జోషి విద్యానికేతన్ స్కూల్ టీచర్స్ పేరెంట్స్, పెద్ద ఎత్తున పిల్లలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీతో పేదల కళ్ళల్లో ఆనందం

### లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన మాజీ మేయర్ పారిజాత



**బాలాపూర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం విప్లవాత్మకమని టీయూఎఫ్ఐడిసి చైర్మన్, డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుల మల్లాపూర్ గ్రామ నివాసి బల్గూరి విజయమ్మ ఇంట్లో వారు భోజనం చేసి వారి కుటుంబ సభ్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకు, పేదలు కూడా సన్న బియ్యం తినాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. ఈ పథకం అమలుతో పేదల కళ్ళలో ఆనందం, హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయనీ అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు పరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్రెడ్డి, మాజీ డైరెక్టర్ బోర్ర జగన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనావత్ బాలునాయక్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు తిరుపతి రెడ్డి, రవికాంత్ రెడ్డి, సాయి ముదిరాజ్, టేకుల సుధాకర్ రెడ్డి, రంజిత్, ప్రవీణ్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలను తగ్గించాలి




### సిపిఐ(ఎం) వైరా మహిళా శాఖ డిమాండ్

**వైరా, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం) నాయకులు గుడిమెట్ల రజిత, కంసాని మల్లికాంబ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ(ఎం) వైరా మహిళా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య నగర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, శాఖ కార్యదర్శి కంసాని మల్లికాంబ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ ధర లీటర్ కు రెండు రూపాయలు పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారంగా పెంచి ప్రజలపై మోయలేని భారం వేస్తుందని విమర్శించారు. ఇప్పటికే అనేక నిత్యావసర వస్తువులు ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై "మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా" ధరల మీద ధరలు పెంచడం దారుణమని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోట పద్మావతి, మాదినేని రజిని, దేవబత్తిని లక్ష్మీతులసి, ఇమ్మడి శైలజ, తడికమల్ల కుమారి, గుడ్ల కళ్యాణి, గడ్డం మల్లిక, సాతెల్లి సత్యవాణి, శంకరశెట్టి కృష్ణవేణి, తెల్లబోయిన ఉమా, గుత్తికొండ శ్రీదేవి, మాయసింగ్, కుదురుపాక హేమ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



### ముధోల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే రామారావు పటేల్

**లోకేశ్వరం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మండలంలోని కనకాపూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు. రైస్ మిల్లర్ల కోతలను ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని స్పష్టం చేశారు. రైతుల అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, బిజెపి మండల అధ్యక్షులు సాయన్న, గిర్మయి చిన్న దేవన్న,ఓరగంటి గోపి, ఐకెపి ఎపిఎం మల్లేష్, ఐకెపిసిసి శ్రీనివాస్, ఐకెపి సీఏ దెబ్బడి పోశెట్టి,ఐకెపి మహిళ అధ్యక్షురాలు నీరడి సాగర, బాద్దేవ్ ప్రేమల,గ్రామ ప్రజలు నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 17వ వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని,కళాశాల నూతన భవనాన్ని మంజూరు చేస్తానని పేర్కొన్నారు. అలాగే పాకాలలో మహిళా హాస్టల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యారంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని,విద్యార్థులు ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోచార్యులు డాక్టర్ మొహిద్దిన్ భాష,దామోదర్ నాయుడు, ప్రధానాచార్యులు రమేష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ మాసులామణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం శ్రీ గురు నృత్యాలయం నాట్య గురువులు నల్లమోలు శ్రీలక్ష్మి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, పుష్పాంజలి, నటేశకౌతం, తరంగం, అన్నమాచార్య కీర్తనలు, కాలభైరవాష్టకం, తిల్లాన అంశాలను పుష్ప, ఆరోహి, అద్విక, హరిణి, హవ్య, జోషిత, కాశ్వీ, కుందన, మధులిక, రియా, సంహిత, సంవిక,శ్రేయ, తన్మయి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కళారత్న నాట్యగురువులు డాక్టర్ ఎస్ పి భారతి , టీవీ ఆక్టర్ రాగిణి, వీరభద్ర రావు లు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులూ అభినందించారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మైనంపల్లి, పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి కోరారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటికి కావాల్సిన నిధుల గురించి వినతి పత్రం అందచేశారు. నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణ చేపట్టాలని కోరారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలన్నారు. అవసరమైన కాలనీలలో సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. రాజీవ్ యవ వికాసం పథకం కింద అర్హులైన యువతకు అవకాశం కల్పించి స్వయం ఉపాధి రంగాలలో రాణించేలా ప్రొత్సాహించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సన్నబియ్యం పథకానికి ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

## ఒకే కాన్పులో ముగ్గురి జననం

### ఆరోగ్యంగా ఉన్న తల్లి బిడ్డలు



**ముస్తాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆసుపత్రిని స్థాపించి గత 37 సంవత్సరాలుగా తిరుమల నర్సింగ్ హోమ్ డా.ఎరవెల్లి చంద్రశేఖర్ రావు, డా.ఎరవెల్లి అనురాధ దంపతులు ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో వైద్య సేవలు అందిస్తున్న విషయం అందరికి తెలిసిందే. శనివారం మండలంలోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన పోదేళ్ల సృజన భర్త మహేష్ పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చింది. నొప్పులు ఎక్కువ కావడంతో డాక్టర్ స్రవంతి డాక్టర్ శ్రీకాంత్ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించి తద్వారా శస్త్ర చికిత్స చేశారు. ఈ కాన్పులో ముగ్గురు పిల్లలకు సృజన జన్మనిచ్చింది. ఇద్దరు అమ్మాయిలు ఒక బాబు ఉన్నారు. ఇలాంటి అరుదైన ఘటన పదివేల మందిలో ఒకరికి జరుగుతుందని వైద్యులు స్రవంతి – శ్రీకాంత్ లు పేర్కొన్నారు ప్రస్తుతం తల్లి ముగ్గురు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. మెరుగైన చికిత్స నిమిత్తం సిద్ధిపేటలోని పిల్లల ఆసుపత్రిలో అబ్జర్వేషన్ కోసం ఉంచామని వైద్యులు తెలిపారు. ఇది నాకు రెండవ ప్రసవమని మొదట ఒక కూతురు ఇప్పుడు ముగ్గురు పిల్లలు జన్మించడంతో దేవుడిచ్చిన ప్రసాదంగా భావిస్తున్నామని తల్లి సృజన వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## చలివేంద్రం ఏర్పాటు ఓ పుణ్యకార్యం

### మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**రామంతపూర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** రామంతపూర్ నెహ్రూ నగర్ చౌరస్తా వద్ద తమ తండ్రి యాదిలాల్ జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాస్ హరి కృష్ణ సికిందర్ లు ఏర్పాటు చేసిన చల్లని నీటి చలివేంద్రాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల దాహార్తిని తీర్చడానికి చల్లని నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఒక పుణ్యకార్యం వంటిదని అన్నారు. ప్రతి సంవత్సరం వేసవిలో యాదిలాల్ స్మారకార్థం వారి కుమారులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ జగదీష్, బిజెపి నేతలు కుమారస్వామి, బాలకృష్ణ మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో హనుమాన్ జయంతి వేడుకలు



**హబ్సిగూడ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ఆధ్వర్యంలో, రామంతాపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శనివారం రాత్రి జరిగిన హనుమాన్ శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ, రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓల్డ్ రామచంద్రా పురంలో హనుమాన్ జయంతి



**రామచంద్రాపురం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఓల్డ్ రామచంద్రపురం హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి రెడ్డి, బిజెపి నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. అదేవిధంగా అమీన్పూర్ లో అద్దెల్లి రవీందర్, ఎడ్ల రమేష్,ఆగారెడ్డి, అనిల్ చారి ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. రామచంద్రపురం బొంబాయి కాలనీలో నిఖిల్ బృందం ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లోనూ కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు, జి.శ్రీనివాస్, నరసింహ, ఎల్లారెడ్డి, విజయ్ గౌడ్, యాదయ్య, అరవింద్, మల్లేష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బావోజి జాతరకు భారీ బందోబస్తు



**నారాయణపేట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా, కొత్తపల్లి మండలం, తిమ్మారెడ్డిపల్లి వద్ద బావోజి జాతర సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులకు భద్రత పరమైన సూచనలు చేయడం జరిగింది. తెల్లవారుజామున తేరు కార్యక్రమం ప్రశాంతంగా జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. జాతరలో దొంగతనాలు ఈవ్ టీజింగ్ జరగకుండా మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎమర్జెన్సీ సమయంలో ప్రజలకు భక్తులకు అందుబాటులో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయాల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**ఆలేరు పట్టణ కేంద్రంలోని హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కళ్యాణ్ భార్గవికి బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షులు బజరంగ్దళ్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందగంగేష్ మండల బిజెపి పూజారి కుమార్ గుట్ట అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ బొట్ల సంపత్ బ్రదర్స్ కంతుల శంకర్ బజరంగ్దళ్ నాయకులు కటకంబాను టింకు కటకం, బాలరాజ్ ఆనంద్ మున్నాభాను నవీన్ తదితరులు పాల్గొన్నారు.**

*–ఆలేరు, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):*

# రామేశ్వరం బండలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

### త్వరలో సొంత నిధులతో అంబేద్కర్ భవన నిర్మాణం: ఎమ్మెల్యే గూడెం



**పటాన్ చెరు, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, సమాన హక్కులు, పరిపాలన వికేంద్రీకరణ, చిన్న రాష్ట్రాలు, పరిపాలనలో మహిళలకు రిజర్వేషన్లు, తదితర మహోన్నత నిర్ణయాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు 20 లక్షల రూపాయల సొంత నిధులచే అంబేద్కర్ భవన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ధరణి అంతి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, నగేష్, శంకర్, సురేష్, ఇబ్రహీం, అర్జున్, కిరణ్, రమేష్, దానయ్య, నవీన్, సర్దార్, సాయిలు, రాములు, లోకేష్, దశరథ్, యాదమ్మ, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యమే ప్రమాదానికి కారణం

### సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివేల



**కోరుకొండ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కోరుకొండ మండలం కాపవరంలోని గణపతి రైస్ మిల్లులో జరిగిన ఘోర విద్యుత్ ప్రమాదంలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని సీపీఐ (ఎంఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు అన్నారు ఈ దుర్ఘటన యాజమాన్యం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. మృతి చెందిన ఆకుల నాని, జాజుల వెంకన్న, అన్నవరం కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలివెల వీరబాబు మాట్లాడుతూ, దుర్ఘటన కేవలం ప్రమాదం కాదు, ప్రభుత్వం, యాజమాన్యాల నిర్లక్ష్యం వల్లే ముగ్గురు నిండు ప్రాణాలు కోల్పోయారు. విద్యుత్ శాఖ సరైన నిర్వహణ లేకపోవడం, మిల్లు యాజమాన్యం కార్మికుల భద్రతను పట్టించుకోక పోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని విమర్శించారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం, యాజమాన్యం కనీసం ఒక్కొక్క కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, వారి పిల్లల చదువులు, ఇతర అవసరాలను ప్రభుత్వం పూర్తిగా భరించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని పలివెల వీరబాబు డిమాండ్ చేశారు.

# ఏవి ఇన్ఫోప్రైడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**మేడిపల్లి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏవి ఇన్ఫో ప్రైడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షులుగా ఎం.వసంత, ఉపాధ్యక్షురాలు కె.గీత కుమారి, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ రెడ్డి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు పి.మమత, జాయింట్ సెక్రటరీ ఎల్.పృథ్వి, సాంస్కృతిక కార్యదర్శి డి.ధీరజ్, ట్రెజరర్ ఫ్లోర్ లీడర్లు ఎ బ్లాక్ లో అచ్యుత గోపాల్ గ్రౌండ్ ఫ్లోర్, టి.శ్రీనివాస్ రెడ్డి మొదటి అంతస్తు, ఎం.శైలజ మూడవ అంతస్తు, సురేందర్ రెడ్డి నాల్గవ అంతస్తు, ఎం.వసంత ఐదవ అంతస్తు, బి బ్లాక్ లో డి.ధీరజ్ గ్రౌండ్ ఫ్లోర్, ఎల్.పృథ్వి మొదటి అంతస్తు, జి.అనుష రెండవ అంతస్తు, టి.స్వాతి మూడవ అంతస్తు, ఎన్.శ్రీకాంత్ రెడ్డి నాల్గవ అంతస్తు, కృష్ణమూర్తి ఐదవ అంతస్తు, సి అండ్ డి బ్లాక్ లో జి.నరసింహ రావు గ్రౌండ్ ఫ్లోర్, పి.మమత రెండవ అంతస్తు, ఎం.శ్రీనివాస్ రెడ్డి మూడవ అంతస్తు, కె.గీత నాల్గవ అంతస్తు, వి.కవిత ఐదవ అంతస్తు నూతన కార్యవర్గం ఏర్పాటయ్యింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏవి ఇన్ఫో ప్రైడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఒక కుటుంబంలా కలిసుంటూ ఇక్కడ ఉత్పన్నమయ్యే సమస్యలను ఓనర్స్ అందరి సహాయ సహకారాలతో పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. నగరంలోని ఇతర వెల్ఫేర్ అసోసియేషన్లకు ఆదర్శంగా ఉండేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# చిల్కానగర్ లో డాక్టర్ అంబేద్కర్ సమ్మాన్ అభియాన్ కార్యక్రమం



**చిలుకానగర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న డాక్టర్ అంబేద్కర్ సమ్మాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిలుకానగర్ డివిజన్ ఎస్ సి మోర్చ అధ్యక్షులు దాసరి యాదగిరి ఆధ్వర్యంలో ఎస్ సి కమ్యూనిటీ హాల్ సమీపంలోని డా.భీమ్‌రావ్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచి, విగ్రహ ప్రాంగణాన్ని అలంకరించారు. అనంతరం దీపోత్సవం నిర్వహించబడింది. అంబేద్కర్ స్ఫూర్తిదాయక జీవితాన్ని స్మరించుకుంటూ ఆయనకు నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ దేవసాని బాలచందర్, జిల్లా ఎస్ సి మోర్చ కార్యదర్శి శామీర్పేట చంద్రయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్, పాల్వంచ విఠల్, ఆలె నరేంద్ర, తిరుపతి సత్యనారాయణ, బోడ విద్యా సాగర్, జెర్రిపోతుల బాల కిషన్, తాటికంటి కిరణ్, కురుమన లక్ష్మణ్, గ్యార స్వామి, కనుకుంట్ల అనిల్, చందన్ ఠాకూర్ లతో పాటు బీజేపీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమానత్వం, స్వాభిమాన జీవితం పట్ల అంబేద్కర్ కలలను మరింత ముందుకు తీసుకుపోతామని ప్రతిజ్ఞ చేశారు.

# గుర్రంపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**జగ్గంపేట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** జగ్గంపేట మండలంలో రామకృష్ణన్ లయన్స్ నేత్ర వైద్యశాల వారు ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ కళ్ళకు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పడాల వీర వెంకట సత్యనారాయణ, గుర్రంపాలెంగ్రామ టిడిపి నాయకులు పడాల రాంబాబు రిబ్బన్ కట్ చేసి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పి వీ మాస్టారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా 1,40,000 పైగా కంటి వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించిన రాజేశ్వరి, రామకృష్ణన్ నేత్ర వైద్యశాల, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలనేతృత్వంలో జగ్గంపేటలో గత సంవత్సరం ప్రారంభించిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కంటికి సంబంధించిన పలు ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పడాల బాలాజీ, పడాల విష్ణు, పడాల దుర్గాప్రసాద్, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో.. అత్యాధునిక వైద్య సేవలు

### ఐదు వందల పడకలతో, సగటున వేయి మంది అవుట్ పేషెంట్లకు చికిత్స

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.మోదిని



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మెహిదీపట్నంలో ఉన్న సరోజినీ దేవి కంటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని ఆధ్వర్యంలో కంటి అనారోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి. నేత్ర వైద్య సేవలలో అత్యుత్తమ సేవలందించే ఒక ప్రముఖ కంటి సంరక్షణ సంస్థగా సరోజినీ దేవి కంటి ఆసుపత్రి విరాజిల్లుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోజినీ దేవి ఆసుపత్రి 500 పడకల సామర్థ్యంతో కొనసాగుతుందని తెలిపారు. ఓ.పి.కంటి వైద్య విభాగానికి రోజుకు వేయి మంది వరకు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని విశ్లేషించారు. అత్యవసర వైద్య విభాగంలో 24 గంటలు వైద్య సేవలు అందుతున్నాయని గుర్తు చేశారు. అనుభవజ్ఞులైన నేత్ర వైద్య నిపుణుల బృందం కంటి సమస్యలు ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఉస్మానియా ఆసుపత్రికి అనుసంధానంగా ఈ ఆసుపత్రి కొనసాగుతుందని వివరించారు. ఈ కంటి ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తెలంగాణ ప్రజలతోపాటు, ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుండి ప్రజలు ఆసుపత్రికి సందర్శించి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. కంటి సంరక్షణలో భాగంగా ప్రజలు 6 నెలలకు ఒకసారి కంటి వైద్య నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరమని హితవు పలికారు. ఆసుపత్రిలో క్యాట్రాక్ట్ (కంటి శుక్లాల) వైద్య విభాగం, రెటీనా వైద్య విభాగం, గ్లకోమా వైద్య విభాగం, కార్నియా వైద్య విభాగం, మెలకన్ను వైద్య విభాగం, కంటి చూపు పరీక్షల విభాగం, తదితర వైద్య విభాగాలలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా డయాబెటిక్ కంటి పరీక్షలు, కాంటాక్ట్ లెన్స్ పరీక్షలు, కాంటాక్ట్ లెన్స్ ఫిట్టింగ్ తో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని వివరించారు. కంటి శుక్లాల తొలగింపు, కార్నియా శస్త్ర చికిత్స, మార్పిడి, కనురెప్పల శస్త్ర చికిత్స, గ్లకోమా బాధితులకు చికిత్స, అవసరమైతే శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని విశ్లేషించారు. తదితర శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు. కంటి ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రజలు ముందస్తుగా తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించి, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఉప్పల్ కు బోరంపేట చంద్రశేఖర్ ముదిరాజ్ గెలుపొందారు. ఈ సందర్భంగా బోరంపేట చంద్రశేఖర్ మాట్లాడుతూ న్యాయవాదులకు ధన్యవాదాలు తెలుపుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

*–ఉప్పల్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):*

## ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన సదస్సు



**నారాయణపేట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్డు భద్రత నియమాలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపరాదని వాహనాలు నడిపితే వాహన యజమాని (తల్లిదండ్రుల) పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని జైలుకు పంపడం జరుగుతుంది అని తెలిపారు. మైనర్ వాడిన వాహనం రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చని, 18 ఏళ్లు నిండిన తర్వాత వచ్చే లైసెన్స్ ని కూడా ఆలస్యం కావచ్చని చెప్పారు. ఇది భద్రతాపరంగా తీవ్రమైన విషయం అందుకే తల్లిదండ్రులు, గార్డియన్లు బాధ్యత ఉండాలని కోరారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, రోడ్డు సూచికలను గమనిస్తూ వాహనాన్ని నడపాలని, డ్రైవింగ్ చేసే సమయంలో వేగ పరిమితిని ఖచ్చితంగా పాటించాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**నిర్మల్/లోకేశ్వరం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కనకాపూర్ గ్రామంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కనకాపూర్ మాజీ సర్పంచ్ నీరడి చిన్న కుమార్,కు 60 వేలు. దేవత్ పోశెట్టిల ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆదేశా అనుసారం కార్యకర్తల చేతుల మీదుగా చెక్కులు ను అందజేశారు. ఆదివారం లోకేశ్వరం మండలం కనకాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు చెందిన చెక్కులను ఎమ్మెల్యే ఆదేశా అనుసారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓరగంటి గోపి, గిర్మాయి చిన్న దేవన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

## జగ్జీవన్ రావు అంబేద్కర్ విగ్రహాల శుద్ధి

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు ఆధ్వర్యంలో సర్కిల్ పరిధి బుద్వేల్ జగ్జీవన్ రామ్ విగ్రహం శుద్ధి చేసి అక్కడి నుండి రాజేంద్రనగర్ అంబెద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి అంబెద్కర్ విగ్రహ శుద్ధి చేసిన బీజేపీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ వై.శ్రీధర్ చేవెళ్ల పార్లమెంట్ కన్వినర్ ఎన్.మల్లారెడ్డి మల్లేష్ యాదవ్ జోగిరవి కోరని సదానంద్,కోరని క్రాంతి,వేముల మల్లేష్,కె.హరికిషన్ జి,సబాద విజయ్ కుమార్,సోల్కర్ రెడ్డి, పీ.రవీందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల సందర్శనతో మనశ్శాంతి



**మహేశ్వరం, ఏప్రిల్ 23 (నిఘా న్యూస్):** ప్రతీ ఒక్కరూ భక్తి భావనతో నడుచుకోవాలని ఆలయాల సందర్శనతో మనశ్శాంతి ఉంటుందని సోషల్ వర్కర్ గనాటే రాజు అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ కాలనీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆయన శ్రీరామ కాలనీ భక్తులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భక్తి భావనతో నడుచుకోవాలని, భక్తితో ఉంటే మంచి పనులు చేయాలనే ఆలోచనలు వస్తా యని తెలిపారు. ప్రతీ ఒక్కరు ధర్మాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ వాసులు లలితమ్మ, విజయ కుమారి, వరలక్ష్మి, మంజుల, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## 'మైన్ టు మార్వెల్' వజ్రాల ప్రదర్శన



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** టాటా గ్రూప్ కు చెందిన భారతదేశ అతిపెద్ద ఆభరణ బ్రాండ్ తనిష్క్, ప్రపంచంలోని ప్రముఖ వజ్రాల సంస్థ డి బీర్స్ కలిసి హైదరాబాద్‌లో ఒక ఆకర్షణీయ సాయంత్రాన్ని ఏర్పాటు చేశాయని తనిష్క్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పేల్కి చెరింగ్ తెలిపారు. ఆదివారం డి బీర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ ప్రతిహారితో కలసి ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో 5 లక్షల కుటుంబాలు తనిష్క్‌తో జీవనంలోని సంతోష క్షణాలను పంచుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రజలు తనిష్క్‌ను ఎల్లప్పుడూ ఆప్యాయంగా ఆదరించి, దీర్ఘకాల బంధాన్ని ఏర్పరిచారన్నారు. వేసవి వివాహ సీజన్‌ను స్వాగతిస్తూ, తనిష్క్ అరుదైన, అమూల్యమైన సహజ వజ్రాలతో తయారైన అందమైన ఆభరణాలను ప్రదర్శించిందన్నారు. ఈ సందర్భంగా తనిష్క్, డి బీర్స్ కలిసి 'మైన్ టు మార్వెల్' అనే వజ్రాల ప్రదర్శనను ఆవిష్కరించారు.

## కురుమ సంఘం ప్రమాణ స్వీకారం

**మల్లాపూర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మల్లాపురం కురుమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు బెల్లం బక్కయ్య ప్రధాన కార్యదర్శి. కంది రాము ఉపాధ్యక్షులు. చిగుళ్ల రమేశ్ బొడ్డు నాగ మల్లయ్య. ఆదివారం మల్లాపూర్ లో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ. శీతాల వెంకటయ్య నాగపురి నర్సింహ సంయుక్త కార్యదర్శి. బెల్లం రాజు దొడ్డి నర్సింహ ప్రచార కార్యదర్శి చిరునాగుల పాండు బెల్లం పరమేశ్ కోశాధికారి. జూకంటి బీరప్ప సలహాదారులు. సూర్ణం రాజేశ్వర్ చిగుళ్ల శ్రీనివాస్ బండ రాము తదితరులు పాల్గొన్నారు.

# సబితా రెడ్డికి హనుమంతుని చిత్రపటం బహుకరణ



**మహేశ్వరం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే సబితా రెడ్డి అని మహేశ్వరం మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ కొనియాడారు. హనుమాన్ జయంతి సందర్భంగా బాలాపూర్ దేవతల గుట్ట స్వామి వారి దేవాలయంలో అంజనీ పుత్రుడైన హనుమంతుడి జయంతి సందర్భంగా సబితా రెడ్డి ఆంజనేయస్వామి విగ్రహం ముందు నుంచుని విజయోత్సవ జెండా ఊపిన చిత్రపటాన్ని సబితా రెడ్డికి,మాజీ మహేశ్వరం మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ తిరుగులేని అభిమానంతో మిత్రులు కాడమోని ప్రభాకర్, సందీప్ లతో కలిసి ఎమ్మెల్యే పి.సబితా రెడ్డికి బహుకరించారు.

# మేదరికులస్తుల వివాహ పరిచయ వేదిక

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మేదరి మహేంద్ర ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ అర్బన్ అధ్వర్యంలో హన్మకొండలో ఏర్పాటు చేసిన మేదరి కుల మెగా వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హరజైనారు. ఈ సందర్భంగా మేదరి మహేంద్ర ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ అర్బన్ అధ్వర్యంలో నాయిని రాజేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ ఆధ్వర్యంలో 50 వేల మదికి పెండ్లిలు చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. మీ అందరి కృష్ వల్లనే నేను ఈ రోజు శాసన సభ్యుణ్ణి అయ్యాను. అందరి లాగే మీరు కూడా సమావేశాలు పెట్టుకోవడాని కోసం త్వరలోనే మేదరి కులస్తుల కోసం 250 గజాలు స్థలం కేటాయిస్తామని అన్నారు. మీకు ఎటువంటి సహాయం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ మేదరి కులస్థుల జిల్లా జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి ప్రసాద్ దీకొండ సరిత దండుగుడుము ఉపేందర్ చందా రాజేందర్ దీకొండ సరజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జాన్ లూధరన్ చర్చ్ లో మట్టలతో హొసన్న నామ స్మరణం



**గోకవరం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** గోకవరం సెయింట్ జాన్ లూధరన్ చర్చ్ క్రైస్తవ సహోదరీ సహోదరులు, మట్టల ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి దేవాలయంలో క్రైస్తవ సహోదరి సహోదరులు, సండే స్కూల్ చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మట్టలను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి దేవాలయానికి తీసుకొచ్చారు. గుడ్ ఫ్రైడే( శుభ శుక్రవారం) కి ముందు వచ్చే మట్టల ఆదివారం పండుగ ఎంతో భక్తి శ్రద్ధలతో, విశ్వాసంతో క్రైస్తవ సోదరులు జరుపుకుంటారు. ఆదివారం ఉదయం నుండి గోకవరం ప్యారిస్ పాస్టర్ రెవరెండ్ వార జాషువా, సంఘ పెద్దలు, స్త్రీల సమాజం, యువజనులు, ఆధ్వర్యంలో యువకులు పెద్దలు సండే స్కూలు, చిన్నారులు ఈత మట్టలు చేత భూని జయ జయ విజయ గీతాలు పాడుతూ వీధిల గుండా తిరుగుతూ యూదుల రాజును కొనియాడారు. అనంతరం మట్టల ఆదివారం వాఖ్య సందేశం గురు మండలాధ్యక్షులు రెవరెండ్ జాషువా వాఖ్య సందేశాన్ని అందించారు. అలాగే ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తీర్ణులైన సంఘ బిడ్డలను అభినందించారు. ప్రార్ధనతో ఆశీర్వదించి దీవెనలు ఇచ్చారు.

# వక్ఫ్ బిల్లును నిరసిస్తూ ట్యాంక్ బండ్ పై ఆందోళన

### నిరసనలో పాల్గొన్న నగర ముస్లింలు



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసిన వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ముస్లింలు, ముస్లిం సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ ముస్లిం సంఘాలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్, లిబర్టీ మీదుగా ట్యాంక్ బండ్ మీదుగా నిర్వహించిన భారీ ర్యాలీలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టిఆర్ విగ్రహం వద్ద గల కుత్బాషి మస్జీద్ నుండి ముస్లింలు భారీ ర్యాలీగా బయలుదేరి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వక్ఫ్ చట్టంతో వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికి, ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే బీజేపీ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లు చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మొహబూబ్ అలీ, అలీం, షఫీ, ఖాదర్,హమీద్, పాషా,మన్నన్, ఉరూజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీమ్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతం గా ప్రచారం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఏ. ఫహీమ్ సూచించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్,జై సంవిధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై నారు. మల్కాజిగిరి 140 డివిజన్ పరిధిలోని ముస్లిం బస్తీ, శివాలయం రోడ్, ధర్మ శాల రోడ్, ఓల్డ్ మల్కాజిగిరి లో పాదయాత్ర చేశారు. అంతకు ముందు బొడ్రాయి సమీపంలోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలకు జనం హారతి పడుతున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకం, బీసీ రిజర్వేషన్, ఫ్రీ ఉచిత బస్సు,గ్యాస్ సబ్సిడీ తదితర పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని చెప్పారు. గత పది సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తుందన్నారు. నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం రుణాలు ఇస్తుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా స్థానికులను కలిసి వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ యే ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో యాదవ్, బి కే శ్రీను,140 డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్, కో ఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు గౌసుద్దీన్, జీడి సత్యనారాయణ, యాది ,కొండగౌడ్, భాస్కర్, నల్లవేలి రాజు, సాయినాథ్ గౌడ్,మొర శ్రీకాంత్ ముదిరాజ్,నగేష్ గౌడ్,సురేష్ సింగ్, శంకర్, శారద, నజియా, లక్ష్మీ, శారద,ఆశ, సంజయ్, పార్థసారథి, నరేష్, సాయిబాబా, అరుణ్ గోగికర్,రఘుయాదవ్, కుమార్,లడ్డు, రాజశేఖర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడి చరణ్ జిత్ గౌడ్, యూత్ నాయకులు షిమ్ము, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

### సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి



**ముస్తాబాద్, ఏప్రిల్, 13 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవీదాన్ నినాదం తో రాజ్యంగా పరిరక్షణ యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, ముస్తాబాద్ మండల ఇంచార్జ్ నాగం కుమార్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు, మండలంలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని కేకే పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించిన బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు రాజ్యాంగ బద్ధంగా ఎన్నికై రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని కేకే ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు ఆ వ్యవస్థలను నాశనం చేస్తున్నారని నాగం కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిస్తామని నాగం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుండం నర్సయ్య, మండల, గ్రామ యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గొర్రె కాపరుల సంక్షేమ సంఘం నాలుగవ మహాసభ

### హాజరైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని గొర్రె కాపరుల సంక్షేమ సంఘం నాలుగో ఆవిర్భావ మహాసభ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు బిసి పితామహులు దార్శనికులు బిందెశ్వరి ప్రసాద్ మండల్ వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. గుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో గొర్రెల కాపర్ల 4 మహాసభను నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. మీ బిడ్డగా అసెంబ్లీలో మీ సమస్యలను మాట్లాడడానికి పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహా సభ సంఘం జిల్లా,అధ్యక్షులు సుక్కాల సత్తయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడబోయిన అయోధ్య యాదవ్ కర్రె వెంకటయ్య గంగుల శ్రీనివాస్ యాదవ్ పసుల యాదవ్, గుట్ట మండల అధ్యక్షులు చౌటుప్పల్ మండలాధ్యక్షులు చెన్నగాని మల్లేష్ యాదవ్ ముక్క సతీష్ భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటేష్ యాదవ్ ఎంపీటీసీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 17ఏళ్లకు కలుసుకున్న మిత్ర బృందం



**ధర్మపురి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, గురువులను సన్మానించిన విద్యార్థులు, ఒకటి కాదు రెండు కాదు ఏకంగా17ఏళ్లకు వారు చదువుకున్న చిన్నప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకునడం కోసం ఒకే వేదికపై కలిశారు.రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని చైతన్య పాఠశాల2007-08 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు కొత్తపల్లి మండలం రేకుర్తిలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఆపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ కాసారం ఆనంద్ కుమార్, కరస్పాండెంట్ సంకిటి తిరుపతిరెడ్డి,జలపతి హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జీవనశైలిని అనుభవాలను ఒక్కొక్కటిని గురువులకు వివరించారు. చిన్ననాడు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను మిత్ర సంఘం నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో మిత్రులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చినా తోటి మిత్రులందరూ కష్ట నష్టాలను పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను విద్యార్థుల బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అందరు కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభా యాత్రలో ఎమ్మెల్యే బీర్ల స్టెప్పులు



**ఆలేరు, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** హనుమాన్ శోభాయాత్రలో డాన్స్ చేసన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు పట్టణం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీర్ల ఐలయ్య హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత శోభయాత్రకు విచ్చేసి బీర్ల ఐలయ్య కార్యక్రమాలు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు హనుమాన్ పాటలకు ఎమ్మెల్యే ఐలయ్య యువతతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో ,టి పి సి సి కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం వెంకటస్వామి బోట్ల సంపత్, మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ కాసుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ రామ సహాయం



**ఖమ్మం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మండలంలోని వాల్యాతండాలో రైతులు పండించిన సన్న రకం ధాన్యం సేకరించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అధికారులతో మాట్లాడుతూ.. కొనుగోళ్లలో జాప్యం లేకుండా సమర్థంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, స్థానిక నాయకులు పాపా నాయక్, జరపుల లక్ష్మణ్, ధరావత్ బాబు, రూప్ సింగ్, మార్తు ఉపేందర్, అజ్మీరా వెంకన్న, బానోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వాసుల నీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే



**కోరుకొండ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ప్రభుత్వాలు మారిన ఆ ప్రాంతవాసుల మంచినీటి కష్టాలు తీరలేదు. ఏళ్ల తరబడి మంచినీటి కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న ఆ ప్రజల కష్టం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ని కదలించింది. రాజానగరం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆ ప్రాంత వాసుల తాగునీటి కష్టాలకు పరిష్కారం చూపారు. లాల చెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ధర్మపురి కాలనీవాసులు 12 సంవత్సరాలుగా తాగునీటి కష్టాలతో జీవనం సాగిస్తున్నారు. వీరి తాగునీటి కష్టాలకు ఎమ్మెల్యే బలరామకృష్ణ కృషితో పరిష్కారం లభించింది. ఆదివారం ధర్మపురి కాలనీలో మంచినీటి కుళాయిల ద్వారా సురక్షితమైన తాగునీటిని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రజలకు అందించారు. వేసవి కాలానికి ముందే ఈ ప్రాంత వాసుల మంచినీటి కష్టాలకు తాగునీటి వెతలకు ఎమ్మెల్యే బలరామకృష్ణ పరిష్కారం చూపడంతో ఆ ప్రాంత ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తూకృతజ్ఞతలు తెలిపారు.

# అంబర్ పేటలో బిజెపి బస్తీబాట



**అంబర్ పేట్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు చుక్క జగన్ ఆధ్వర్యంలో ఆదివారం బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సహా కోశాధికారి ఓ. శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని బతుకమ్మ కుంట, సాయి మధుర నగర్ లలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బిజెపి నాయకులు పి గోవర్ధన్ రెడ్డి, మల్లేష్, ధనుంజయ, ఎడెల్లి అజయ్ కుమార్, నాగరాజు చారి, బాలకృష్ణ గౌడ్, మధుసూదన్ రావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ధర్మశాస్త్ర సంకీర్తన సమాజం ఆధ్వర్యంలో అన్న దానం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** హరిహర సుతుడు, దేవ దేవుడు శ్రీ అయ్యప్ప స్వామి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మల్కాజ్గిరి చౌరస్తాలో శ్రీ ధర్మ శాస్త్ర భక్త సమాజం ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. అన్నప్రసాదం పంపిణికి ముందు కాశీనాథ్ గురుస్వామి, భాస్కర్ గురు స్వామి పూజ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు రెండు వేల మందికి భోజన పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ తమిళలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసినాథ్, భాస్కర్,గణేష్, సుబ్రహ్మణ్యం, అరుణ్, ప్రకాష్,శ్రీకాంత్, జోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డస్ట్ బిన్ లా మారిన వరంగల్ జాతీయ రహదారి

### గోల్నాక చౌరస్తాలో

### చెత్త, వ్యర్థాలను పారవేస్తున్న స్థానికులు



**అంబర్ పేట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ప్రతినిత్యం లక్షలాది వాహనాలు రాకపోకలు సాగించే గోల్నాక చౌరస్తా కాస్తా చెత్తకుండీగా మారిపోయింది. తమ ఇండ్లలో, వ్యాపార సంస్థల్లో పోగైన చెత్తాచెదారాన్ని స్థానికులు, వ్యాపారులు నడి చౌరస్తాలో డంప్ చేస్తున్నారు. దీంతో వరంగల్ జాతీయ రహదారి చెత్తాచెదారానికి కేంద్ర బిందువుగా మారిపోయింది. స్థానికులు, వ్యాపారులు రాత్రి వేళల్లో చెత్త వ్యర్థాలను తీసుకువచ్చి చౌరస్తాలో వేస్తున్నారు. దీంతో ఉదయం వేళల్లో చౌరస్తాలో పెద్ద ఎత్తున చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఉదయం 10 గంటలకు రాంకీ సంస్థకు చెందిన లారీ వచ్చి చెత్తను తరలించే వరకు చౌరస్తా మీదుగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. దీనికి తోడు రద్దీ వేళలో రాంకీ సంస్థ సిబ్బంది లారీని తీసుకువచ్చి పది నిమిషాల పాటు చౌరస్తా నిలిపి చెత్త తరలిస్తుండడంతో ఇక్కడ నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుంది. ప్రధానంగా నడిచి చౌరస్తాలో చెత్త, ఆహార పదార్థాలు, ఇతర వ్యర్థాలను పార వేస్తుండడంతో చౌరస్తా మీదుగా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు జారిపడుతూ గాయాల పాలవుతున్నారు. ఈ విషయం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది గమనిస్తున్న నడి చౌరస్తాలో చెత్తను వ్యర్థాలను డంప్ చేస్తున్న వారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. చౌరస్తాలో చెత్త వ్యర్థాలను వేస్తున్న వారి వీడియోలను చిత్రీకరించి అధికారులకు పంపించిన పట్టించు కోవడం లేదని స్థానికులు విమర్శించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి గోల్నాక చౌరస్తాలో చెత్త వ్యర్థాలను వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, వేసే వారికి భారీ జరిమానాలు విధించాలని ప్రజలు కోరారు.



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కూచిపూడి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జయంతి కార్యక్రమనికి కూచిపూడి సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్, ఇతర పెద్దలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులుప్రజాసంఘాల నాయకులు వేలాదిగా పాల్గొనవలసిందిగా కోరారు.

*–కూచిపూడి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):*

## పుష్పాల ఇందిరమ్మకు రాములు నాయక్ నివాళులు



**కారేపల్లి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కారేపల్లి ఎస్సైగా విధులు నిర్వహించి ప్రస్తుతం టాస్క్ పోర్స్ ఎస్సైగా పని చేస్తున్న పుష్పాల రామారావు మాతృమూర్తి పుష్పాల ఇందిరమ్మ చిత్రపటానికి వైరా మాజీ ఎటమ్మెల్యే లావుద్యా రాములునాయక్ నివాళ్ళుఅర్పించారు. పుష్పాల ఇందిరమ్మ ప్రథమ వర్ధంతి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లిలో నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ కుమారులైన ఎస్సై రామారావు, అయన సోదరులను పరామర్శించారు. పుష్పాల ఇందిరమ్మ తన బిడ్డలను ఉన్నతస్థితికి తీసుకరావటానికి పడిన కష్టాన్ని కుటుంబ సభ్యుల నుండి అడిగి తెలుకున్నారు. ఇందిరమ్మ ధన్యజీవి అని మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ కొనియాడారు.

## అణచివేతకు గురవుతున్న మున్నూరు కాపులు

### కులగణనలో మున్నూరుకాపులకుఅన్యాయం



**కారేపల్లి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు అణచివేతకు గురువతున్నారని మున్నూరు కాపు సంఘం కారేపల్లి మండల అధ్యక్షుడు గమిడి నరసింహారావు విమర్శించారు. ఆదివారం కారేపల్లి పెద్దమ్మ తల్లి ఆలయ పాండవ మండపం వద్ద మున్నూరు కాపు సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో గమిడి నర్సింహరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన పాలకులు బీసీలకు తీరని అన్యాయం చేశారన్నారు. బీసీ జాబీతో ఉన్న మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యత, ప్రాముఖ్యత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణనలో మున్నూరు కాపుల జనాభా విషయమై అన్యాయం జరిగిందన్నారు. మున్నూరు కాపులకు రాజకీయ, సామాజిక పరంగా జరిగే అన్యాయంపై ఐక్యంగా ఎదుర్కొనేందుకు సిద్దం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పొట్లకాయల రమేష్, వాకాటి సురేష్, ముత్యాల సురేష్, భోగి భద్రయ్య, ఆవుల సతీష్, నాగేశ్వరరావు, కంచి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల రథోత్సవం



**తూప్రాన్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని రాముల గుడి ప్రాంగణంలో సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో సందర్భంగా చివరి రోజు అయిన ఆదివారం ప్రత్యుత్వ కార్యక్రమం ఆలయ చైర్మన్ బజారు రవీందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. ఉదయం 8 గంటలకు వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఉత్తమ వద్ద ప్రత్యేక హెూమం నిర్వహించారు. అనంతరం రథానికి బలి నిర్వహించిన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నారాయణ గుప్తా రథానికి పున నిర్మాణ పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లతో పాటు పుర ప్రముఖులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫాస్టర్స్ ఆధ్వర్యంలో ఐక్యతా ర్యాలీ




**రామంతపూర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మట్టల ఆదివారం సందర్భంగా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్, రామంతపూర్ ఆధ్వర్యంలో శాంతి ఐక్యత కోసం శాంతి ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ సత్యం, రెవ యోనా, బిషప్ దయానంద్, రెవ. కే ఎస్ ప్రకాష్, పాస్టర్ మనోజ్, రెవ గోన ఫిలిప్, అగ్రిప్ప, తేజోమయ, జెరుషలేము మత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఏరియా పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ రామంతపూర్, ఎల్బీనగర్, హబ్సిగూడ నుండి పాస్టర్ ఫెలోషిప్ప ప్రతినిధులు బిషప్ వెల్సన్ సింగం, రెవరెండ్ ప్రభాకర్, రెవరెండ్ జి.కే.బాబు, బిసికె దేవదానం, శ్రీధర్ల జాన్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా దేవర శెట్టి



**పెబ్బేరు, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడి కోసం ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎన్నికలు నిర్వహించగా 496 ఓట్లు పోలింగ్ కాగా డి.మహేష్ కుమార్ 182 ఓట్లతో గెలిచారు. ఈ నెల 3న ఎన్నికల కోసం 8 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా 5వ తేదీన ఇద్దరు అభ్యర్థులు విత్డ్రా చేసుకున్నారు. దీంతో 6 గురి అభ్యర్థుల మధ్య పోటీ వాతావరణం నెలకొంది. ఎవరికి వారు వారి రీతిలో ప్రచారం చేసి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేశారు. చివరగా ఆదివారం జిల్లా ఎన్నికల సంఘం నిర్వాహకులు బాదం వెంకటేష్, బుస్స రమేష్, సింగయ్య శెట్టిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా దేవర శెట్టి మహేష్ ఎన్నికయ్యారు. పెబ్బేరు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు. పోటీదారులైన ఎస్.రమేష్ కు 150 ఓట్లు, బి.రవి కుమార్ కు 89, బి.విజయుడుకు 38, ఆర్.నవీన్ కుమార్ కు 26, ఎన్. రాజశేఖర్ కు 4, నోటాకు 1, చెల్లని ఓటు ఒకటి నమోదయ్యాయి. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థికి ఎన్నికల నిర్వాహకులు నియామకపత్రం అందజేశారు. పట్టణ ఆర్యవైశ్య సభ్యులంతా కలిసి మహేష్ కుమార్, రాధిక దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డి.మహేష్ కుమార్ మాట్లాడుతూ ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని వాసవి మాత ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపే ప్రభుత్వం కాంగ్రెస్



**సిద్దిపేట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** పేదలకు కడుపునిండా అన్నం కంటినిండా నిద్ర పోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు, సిద్దిపేట నియోజకవర్గ ఇన్ ఛార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం ద్వారా ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన సన్న బియ్యాన్ని తీసుకున్న లబ్ధిదారులు, సడిమెల పద్మ బాలయ్య దంపతులు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలతో పాటు సన్న బియ్యం పంపిణి చేస్తున్నందుకు ఆనందాన్ని వెళ్లిబుస్తూ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులైనా సునీతారావు, హరికృష్ణ, టిపిసిసి కార్యదర్శి గంప మహేందర్ లను ఆహ్వానించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసిభోజనం చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ, మహేందర్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండడంతో పాటు పేదల కడుపు నింపే విధంగా ఉండాలనే ఉదేశ్యంతొ కాంగ్రెస్ ప్రభుత్వం దోహదపడుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యంతో వండిన ఆహారం చాలా బాగుందని అన్నారు. రేషన్ కార్డు లబ్దిదారులు కూడా సన్న బియ్యంతో అన్నం తిని ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇప్పటి వరకు పేదలను ఉద్దేశించి సన్న బియ్యం పంపిణి చేసిన ప్రభుత్వాలే లేవని, పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షుడు బిక్షపతి, నాయకులు బొమ్మల యాదగిరి, కలిముద్దీన్, మార్క సతీష్ గౌడ్, ఎల్లం యాదవ్, దాస అంజన్న, గోపి కృష్ణ, వాహబ్, మున్నా, జనార్దన్ రెడ్డి, రాకేష్, నవీన్ ముదిరాజ్, రేణుక, రజిని, మమత, బోదాసు యాదగిరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) సమరం

### సర్వేలతో సమస్యల గుర్తింపు



**కారేపల్లి, ఫిబ్రవరి 13 (నిఘా న్యూస్):** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ధ్యేయంగా సీపీఐ(ఎం) సమరం చేయనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు అన్నారు. ఆదివారం కారేపల్లి భరత్ నగర్ కాలనీలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించింది. కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం, ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి హామీ బిల్లులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం గాలి కొదిలేసిందని దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గరువతున్నారన్నరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీల అమలు అరకొర తప్ప పూర్తిగా ప్రారంభం కాలేదన్నారు. ఎందరో పేదలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ అత్మీయ భరోసా, రేషన్ కార్డుల కోసం ఎదురు చుస్తున్నారన్నారు. కారేపల్లి మండలంలో ప్రతి గ్రామంలో సమస్యలపై ఇంటింటి సర్వే ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కారేపల్లి గ్రామపంచాయతీలో సమస్యల పరిష్కారానికి ఈ నెల 19న కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు హాజరు కావాలని 22 తేదీన మండల కార్యాలయం ముందు ఆందోళనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమం సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి, మండల నాయకులు తలారి దేవ ప్రకాష్, ముండ్ల ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, ఇల్లంగి పిచ్చయ్య మహమ్మద్ సిద్ధిక్. షేక్ షాంబీరు, అన్నపూర్ణ, పాపమ్మ, రామస్వామి, సుజాత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేగోటి ఉషారాణికి ఘన సన్మానం



**మోత్కూరు, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మోత్కూరు పట్టణానికి చెందిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం సెక్రటరీ రేగోటి ఉషారాణి ఈ నెల 12 న హైదరాబాద్ రవీంద్రభారతిలో పాలడుగు నాగయ్య కళా పీఠం, నవభారత నిర్మాణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన తేట తెనుగు తియ్యదనం కవి సమ్మేళనంలో పాల్గొని మన మాతృభాష అయిన తెలుగు తియ్యదనం గురించి తనదైన శైలిలో మన తెలుగు తియ్యదనం గురించి చక్కనైన కవిత రచించి గానం చేసి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎల్.నర్సింహారెడ్డి మాజీ ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు, ఎన్ శ్రీనివాసరావు సైనిక దళ మేజర్ జనరల్, అమృత కుమార్, తుమ్మ జనార్ధన్, సూరపల్లి రవికుమార్, ప్రముఖ రచయిత్రి వడ్డేపల్లి విజయ ప్రముఖుల ప్రశంసలతో ఘనంగా సన్మానించారు.

# గార్మెంట్స్ పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు





### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో ఎమ్మెస్ గార్మెంట్స్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎం ఎస్ గార్మెంట్స్ యజమానులకు మంగ సత్యనారాయణ అండ్ సన్స్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎమ్మెస్ గార్మెంట్స్ వల్ల అనేకమంది చదువుకున్న యువతీ యువకులు మహిళలు ఉపాధి అవకాశం లభిస్తుందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఉపాధి వల్ల వారి కుటుంబాన్ని పోషించు కునేందుకు కుటీర పరిశ్రమలు ఎంతో దోహదపడతాయని ఉపాధి అవకాశాలను ఉద్యోగం గానే చూసుకుంటూ వ్యాపార రంగాల వైపు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ సి ఐ కాంగ్రెస్ పార్టీ, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షుడు మంగ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**మనోహరాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాల్లో భాగంగా, రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు నేడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహం దగ్గర స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం చేయడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహాన్ని మంచి నీళ్ళతో శుభ్రంగా కడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉప అధ్యక్షుడు కాళ్లకల్ సర్పంచ్ నత్తి మల్లేశ్ ముదిరాజ్, జిల్లా నాయకులు పురం మహేష్, కమ్మరి నరేందర్ చారి, ఎల్లేష్ యాదవ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వర్గంటి మురళి, కాళ్లకల్ పట్టణ అధ్యక్షుడు కొత్తూరి మల్లేష్, ఈరక్క గోపాల్, ఎర్ర కృష్ణ, పెద్దింటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** సిద్ధార్థ హై స్కూల్లో చదివిన పూర్వ 2001, 2002 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల బ్యాచివిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగినది. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు కృష్ణమాచారి గడ్డమీది రాజు శర్మ రామాచార్యులు సమావేశానికి హాజరై వారికి పూర్వ విద్యార్థులు మెమొంటోను అందజేసి శాలువతో సన్మానం చేసినారు. చిన్ననాటి జ్ఞాపకాలు విద్యార్థులు చదువుకున్న గుర్తుకు చేసుకున్న ఆటపాటలతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వాసు దేవి రెడ్డి మహేందర్ రెడ్డి. ఆచార్యులు శశి కుమార్ అపర్ణ స్వాతి పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా సభ్యులతో పాల్గొన్నారు.

## దేవాలయానికి ఫ్లడ్ లైట్ల వితరణ



**పెబ్బేరు, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల పరిధిలోని తిప్పాయిపల్లిలో నెలకొన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి గుమ్మడానికి చెందిన తెలంగాణ జాయింట్ ఆక్షన్ కమిటీ రాష్ట్ర కోశాధికారి టీజీ శ్రీనివాస్ ఎల్ఈడీ ఫ్లడ్ లైట్ను దేవాలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో దేవాలయ అభివృద్ధికి తాను కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, రాముడు, కరుణాకర్ పాల్గొన్నారు.

## ఉప్పల్లో కురుమ సంఘం సభ్యత్వం డ్రైవ్





**హైదరాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ కురుమ సంఘం మెంబర్ షిప్ లో భాగంగా సీనియర్ నాయకులు కళ్యాణం గీతా, సూర్యప్రకాష్ కురుమ, కడారి బాలేశం కురుమ గార్లను ఈరోజు కురుమ సంఘం సభ్యులుగా చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ వెలుగుగుట్ట చైర్మన్ జన్నీ రఘు కురుమ ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ పాల్గొన్నారు. –

## పద్మశ్రీ వనజీవి మృతి పట్ల ఈపీడీసీ సంతాపం




**హైదరాబాద్, ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు జీవితాంతం కృషి చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య (దారిపల్లి రామయ్య) మరణానికి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. కోట్లాది మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించిన ఆయన జీవితం సామాజికస్పృహ, పర్యావరణ భావుకత ఉన్న ప్రతివ్యక్తికి ఆదర్శనీయమని, ఆయన పర్యావరణానికి అందించిన సేవలు మరువలేనివి సంస్థ ప్రతినిధులు కొనియాడారు. రామయ్య మరణం పర్యావరణానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని, ప్రకృతి మాతను ప్రార్థించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య, జాతీయ సలహాదారుడు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, కన్వీనర్ తాగారాజు ముదిగొండ తదితరులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## అగ్నిప్రమాదంలో మూడు పూరిల్లు దగ్ధం



**అశ్వారావుపేట, ఏప్రిల్ 13 (నిఘా న్యా ్య స్):** అశ్వారావుపేట మండలం పాల గుంపు గ్రామంలో ఆదివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది, ఈ ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన మడకం రాజు ,నల్లబెల్లి స్వప్న, కొర్సా భద్రం చెందిన మూడు పూరీల్లు పూర్తిగా దగ్ధం కాగా పది లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు తెలుస్తుంది , అగ్ని ప్రమాద కారణంగా సర్వసం కోల్పోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాదిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు, అయితే అగ్ని ప్రమాదానికి గల కారణం తెలియాల్సివుంది.

## మహేశ్-రాజమౌళి చిత్రంపై
# భారీ అంచనాలు

తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు – రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు– ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది. అంతే కాదు ప్రస్తుతానికి ఆ డేట్‌నే టార్గెట్‌గా పెట్టుకొని సినిమా పనులు కంప్లీట్ చేస్తున్నారట. ఇక దీనిపై మరింత క్లారిటీ రావడం విషయం పక్కన పెడితే.. ఈ న్యూస్ పై కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంకా సినిమా నుండి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు అప్పుడే విడుదల తేదీనా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఒకవేళ నిజంగానే డేట్ లాక్ చేసినా, జక్కన్న సినిమాలు ఎన్నిసార్లు రిలీజ్ డేట్‌లు మార్చుకుంటాయనేది మనకి తెలియంది కాదని వాపోతున్నారు.

## జాన్వీకి సర్‌ప్రైజ్ గిఫ్ట్‌గా
# లగ్జరీ కారు



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్గిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్గిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు– మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ– ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు– ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్గిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు– అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.

## 25న విడుదల కానున్న
# సారంగపాణి జాతకం




టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.



## నన్ను కాదని అనన్య పాండేను
# తీసుకుంటారా?

### అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుష్రత్



బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు–కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే కలిసి నటించారు.

# మోహన్ లాల్ సరసన శోభన



ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు.ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా విడుదల టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేడు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

## ఈడియట్ పాట రీ క్రియేట్ చేస్తున్న రవితేజ

రవితేజ హీరోగా నటిస్తోన్న 75వ చిత్రం 'మాస్ జాతర' భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల కథానాయిక. సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ ప్రోమో విడుదలైంది. 'తు మేరా లవర్' అంటూ సాగే ఈ పాటలో రవితేజ.. 'ఇడియట్' సినిమాలోని 'చూపుల్తో గుచ్చి గుచ్చి' పాట ఐకానిక్ స్టెప్పును రీక్రియేట్ చేశారు. ఫుల్ పాట 14న విడుదల కానుంది.




## బెంగళూరు ఆల్‌రౌండ్ షో
# రాజస్థాన్‌పై ఈజీ విన్

### రాజస్థాన్‌పై బెంగళూరు ఈజీ విన్- రాణించిన సాల్ట్, విరాట్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మళ్లీ గెలుపు ట్రాక్ ఎక్కింది. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 9 వికెట్ల తేడాతో నెగ్గింది. రాజస్థాన్ నిర్దేశించిన 174 పరుగులు లక్ష్యాన్ని ఆర్సీబీ 17.3 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి ఛేదించింది. ఫిల్ సాల్ట్ (65), విరాట్ కోహ్లి (62లి) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. పడిక్కల్ (40లి) రాణించారు. రాజస్థాన్ బౌలర్లలో కుమార్ కార్తికేయకు 1 వికెట్ దక్కింది.

ఛేజింగ్‌లో ఆర్సీబీకి మంచి ఆరంభం లభించింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఎడాపెడా బౌండరీలతో రెచ్చిపోయాడు. దీంతో ఆర్సీబీ పవర్ ప్లే ముగిసేసరికి 65–0తో నిలిచింది. ఈ క్రమంలోనే సాల్ట్ అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. అయితే 8.4 ఓవర్ వద్ద సాల్ట్ భారీ షాట్?కు ప్రయత్నించి క్యాచౌట్?గా పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత వచ్చిన పడిక్కల్‌తో కలిసి విరాట్ స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. ఈ క్రమంలోనే విరాట్ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఇక రాజస్థాన్‌కు మరో ఛాన్స్ ఇవ్వకుండా ఈ ఇద్దరే మ్యాచ్‌ను ముగించేశారు.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్‌కు కూడా ఇన్నింగ్స్‌ను అద్భుతంగానే ప్రారంభించింది. కెప్టెన్ శాంసన్ (15) ఔటైనప్పటికీ రియాన్ పరాగ్ (30)తో కలిసి యశస్వీ జైస్వాల్ (75) సూపర్ హాఫ్ సెంచరీతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో 13 ఓవర్లకే రాజస్థాన్ స్కోర్ 100 దాటింది. కానీ ఆ తర్వాత ఆర్సీబీ బౌలర్లు పుంజుకున్నారు. వరుస వికెట్లు తీస్తూ, కట్టుదిట్టమైన బంతులేస్తూ పరుగులు నియంత్రించారు.

పరాగ్‌ను యశ్ దయాల్ ఔట్ చేయగా, జైస్వాన్‌ను హేజిల్‌వుడ్ పెవిలియన్ చేర్చాడు. హెట్‌మయర్ (9) కూడా విఫలమయ్యాడు. అతడిని భువనేశ్వర్ బోల్తా కొట్టించాడు. చివర్లో ధ్రువ్ జురెల్ (35లి) పోరాడడం వల్ల ఆ మాత్రం స్కోరైన వచ్చింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్, యశ్ దయాల్, హేజిల్?వుడ్, కృనాల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# ఉత్కంఠ పోరులో ముంబయి గెలుపు
## సీజన్‌లో ఢిల్లీకి తొలి ఓటమి



ఐపీఎల్‌లో భాగంగా ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. అనంతరం 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ, 19 ఓవర్లలో 193కే ఆలౌట్ అయ్యింది. ఉత్కంఠంగా సాగిన పోరులో హార్దిక్ సేన 12 పరుగుల తేడాతో గెలిచింది. ఫలితంగా ఇప్పటివరకు ఓటమి లేకుండా సాగిన ఢిల్లీ క్యాపిటల్స్ జైత్రయాత్రకు బ్రేక్ పడింది. ఆ జట్టులో కరుణ్ నాయర్ (89: 40 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్స్‌లు) పోరాడినా ఫలితం దక్కలేదు. అభిషేక్ పోరెల్ (33) ఫర్వాలేదనిపించగా, కేఎల్ రాహుల్ (15) నిరాశ పరిచాడు. మిగతా బ్యాట్స్‌మెన్స్ అంతా విఫలం కావడంతో డీసీకి ఓటమి తప్పలేదు. ఇక ముంబయి బౌలర్లలో కర్ణ్ శర్మ 3, దీపక్ చాహర్ 1, బుమ్రా 1, శాంట్నర్ 1 వికెట్లు పడగొట్టారు.

### తిలక్ వర్మ విధ్వంసం

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. బ్యాటర్ తిలక్ వర్మ (59, 33 బంతుల్లో.. 6 ఫోర్లు, 3 సిక్సులు) అదరగొట్టాడు. ఓపెనర్ రోహిత్ శర్మ(18) మరోసారి నిరాశపర్చాడు. ఐదో ఓవర్లో విప్రజ్ వేసిన చివరి బంతికి ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్ చేరాడు. మరో ఓపెనర్ రికెల్టన్(41) మాత్రం దూకుడుగా ఆడి స్కోర్‌ను పెంచేందుకు ప్రయత్నించాడు. రోహిత్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన సూర్య కుమార్ యాదవ్(40) కూడా 5 ఫోర్లు, 2 సిక్సులతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన తిలక్ వర్మ విరుచుకపడగా, కెప్టెన్ హార్దిక్ పాండ్య (2) తొందరగా ఔటైపోయాడు. ఆ తర్వాత వచ్చిన నమన్ (38లి)తో కలిసి చక్కటి ఇన్నింగ్స్ నిర్మించిన తిలక్, చివరి ఓవర్లో ఔట్ అయ్యాడు. ఇక ఢిల్లీ బౌలర్లలో విప్రజ్, కుల్దీప్ రెండేసి వికెట్లు.. ముకేశ్ ఒక వికెట్ తీశారు.



హైదరాబాద్‌లోని అమీర్‌పేట జిహెచ్ఎంసి గ్రౌండ్స్‌లో జరిగిన వైశాఖి వేడుకలలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పవిత్రమైన రోజు మన కుటుంబాలందరికీ ఆనందం, శ్రేయస్సు మంచి ఆరోగ్యాన్ని తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు విజ్ఞప్తి చేశారు.

– హైదరాబాద్ ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):

## పారు వేటతో... ముగిసిన కంబగిరి స్వామి బ్రహ్మోత్స వాలు



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** అవుకు మండలంలోని శ్రీ లక్ష్మీ కంబగిరి స్వామి బ్రహ్మోత్సవాలను ఆరు రోజులపాటు వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ కంబగిరి స్వామి వారికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మ దంపతులు కలిసి స్వామివారికి పట్ట వస్త్రాలను కూడా సమర్పించారు. చివరి రోజు అయిన ఆదివారం అవుకు మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీ లక్ష్మీ కంబగిరి స్వామి పారువేట ఉత్సవాలను కునుకుంట్ల గ్రామ పెద్దలు గూడాల మురలీధర్ రెడ్డి, గూడాల ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా పారువేట ఉత్సవాలను నిర్వహించారు. కంబగిరి స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంతో గూడాల సోదరులు మురలీధర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి కలిసి అధికారులకు పోలీసులకు మండలంలోని ప్రజలకు స్వామివారి భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిరుమలలో గోవుల మృతిపై గ్లోబల్ ప్రచారం

- వైసిపి నేత భూమనపై మండిపడ్డ రుడా చైర్మన్ బొడ్డు
- టీటీడీ గోశాలలో 260 మంది గో సంరక్షణ చేస్తున్నారు



**కోరుకొండ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** తిరుమల గోశాలలో వందకు పైగా గోవులు మరణించాయంటూ వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రుడా ఛైర్మన్, రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి మండిపడ్డారు. భూమన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గోవుల విలువ తెలియని వ్యక్తులు ఈ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గోవును తల్లిగా భావిస్తారని బొడ్డు తెలిపారు. తల్లిలాంటి గోవుల పరిస్థితిని సీఎం, డిప్యూటీ సీఎం ప్రతిరోజు పరిశీలిస్తున్నారని చెప్పారు. గోశాలలో అన్ని వసతులు ఉన్నాయని, 260 మంది సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. వయసు పైబడి, అనారోగ్యంతో చనిపోయే ఘటనలను కూడా భూతద్దంలో చూపిస్తున్నారని మండిపడ్డారు. అమ్మ అనే పదానికి అర్థం తెలియని వ్యక్తి మీ నాయకుడు జగన్ అని అన్నారు. హిందూ ధర్మాన్ని మీ కుటుంబంలో మీరు పాటిస్తున్నారా అని ప్రశ్నించారు.

# మధిరలో 128 కోట్లతో.. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం

### మధిరలో డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సిఎం

**మధిర, ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** 128 కోట్లతో పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తున్నామని మధిర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మధిరలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 128 కోట్ల అంచనా వ్యయంతో మధిర మున్సిపాలిటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిర్మాణ పనులకు, వంగవీడు గ్రామంలో వంగవీడు నుండి నక్కలగరుబు వరకు 5 కోట్ల 25 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు, కృష్ణాపురం గ్రామంలో కృష్ణాపురం నుండి భవాన్లపురం వరకు 3 కోట్లతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు,ఆత్కూరు గ్రామంలో ఆత్కూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముస్లిం కాలని వయా పిల్లిగుట్ట వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సి.ఎం. శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత దంపింగ్ యార్డ్ వద్ద రాయ పట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ ఐదు సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుం దని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం,గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు.మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, నేడు మధిర మండలంలో వివిధ గ్రామాలలో 12 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్డీఓ నరసింహా రావు, మునిసిపల్ కమీషనర్ సంపత్,మధిర తహశిల్దార్ రాంబాబు,ఎంపీడీఓ,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## విభజించి పాలించిన నేతల వల్లే వెనక పడ్డాం..!

- కోకాపేటలో ముదిరాజ్ భవన్‌ను నిర్మిస్తా
- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నుండి ముదిరాజ్ కార్పొరేషన్ కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే అందిస్తానని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ టివోలీ గార్డెన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిందని,మన ముదిరాజ్ లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఒక ప్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ ప్లాట్ ఫామ్‌ను ప్రతి ముదిరాజ్ బిడ్డ వినియోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నారు. కోకాపేటలో 5 ఎకరాల స్థలం ఉందని ఆ స్థలంలో ముదిరాజ్ భవన్‌ను కట్టిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీలకతీతంగా ముదిరాజ్ నాయకులంతా ఏకమై ముదిరాజు కులస్తులను ఆర్థికంగా ఎదిగే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ విషయంలో ముదిరాజ్ జర్నలిస్టులు సహకరించి రాష్ట్రంలో ఉన్న పేద ముదిరాజ్ బిడ్డలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.గత పాలకులు ముదిరాజ్ కులస్తులను విభజించి పాలించారని అందుకే మనమంతా వెనుక పడ్డామన్నారు. అనంతరం జర్నలిస్టు సంఘం నాయకులు చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షుడు బలరాం,రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు చింతల నీలకంఠం,ప్రధాన కార్యదర్శి బోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గడ్డమీద శ్రీశైలం, గోనెల కుమార్, ఇండస్ట్రీ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రముఖ న్యాయవాది వినోద్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుగ్రీవుడు, రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం నాయకులు సతీష్ ముదిరాజ్, శివ, మల్లికార్జున్ , భూమయ్య, శివన్న, హరికుమార్, చింతల శ్రీనివాస్, బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో 13రోజులుగా ఆమరణ దీక్ష

- బీసీ బిల్లును ఆమోదించాలని బిసి ఆజాది జెఎసి చైర్మన్ బత్తుల దీక్ష
- సంఘీభావం తెలిపిన ప్రజా సంఘాల జెఎసి కో చైర్మన్ మాదాసి సురేష్



**హన్మకొండ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో గత 13 రోజులుగా బిసి ఆజాది జెఎసి చైర్మన్ బత్తుల సిద్దేశ్వర్ చేస్తున్న ఆమరణ నిరహార దీక్షను కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విరమింపచేసి డిమాండ్ లకు అంగీకరించాలని ప్రజాసంఘాల జేఏసీ హన్మకొండ జిల్లా కో చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని నాగయ్య పల్లిలో ఆయన మాట్లాడుతూ గత 13 రోజులుగా బత్తుల సిద్దేశ్వర్ ప్రాణ త్యాగానికి సిద్ధపడి ఆమరణ దీక్ష చేయడం వలన ఆయన ఆరోగ్యం క్షీణించిందని,ఆయనకు ఏదైనా జరిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత వహించాలన్నారు. బీసీ నాయకుడు చేస్తున్న దీక్షపై స్పందించక పోవడం సిగ్గుచేటని, వెంటనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశ వ్యాప్తంగా కులగణను చేపట్టి బీసీ బిల్లులను ఆమోదించాలని మిగతా డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత, బహుజన,ప్రజాసంఘాల నాయకులు గిన్నారపు ప్రసంగి, మోరే ఐలయ్య, కొమ్మాల బిక్షపతి యాదవ్,మాదాసి బిక్షపతి, మాదాసి సూరయ్య,గిన్నారపు కుమారస్వామి, మాదాసి బక్కయ్య తదితరులు పాల్గోన్నారు.

## బాలికలను గౌరవించే సమాజం కావాలి

### చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్



**పంజాగుట్ట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** సమాజంలో చిన్న పిల్లల నుంచి ముసలి వారి వరకు మహిళలపై అత్యాచారాలు, వేధింపులు నిత్యకృత్య మయ్యాయని చంచల్ గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్ అన్నారు. అదివారం ఎర్రమంజిల్ లోని సేవ్ ది గర్ల్ చైల్డ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. బాలికలను వేధింపులు జరగకుండా మంచి సమాజం కోసం పాటు పడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. సేవ్ ది గర్ల్ చైల్డ్ సంస్థ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేసి బాలికలకు, మహిళలకు భరోసాగా నిలుస్తామన్నారు. ముఖ్యంగా కళాశాల యువతకు మహిళలను గౌరవించేలా మంచి విలువలు గల సమాజం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర పల్నాటి, మారియా అంతోని, గీతానంద్, శరణ్య, ఆపర్ణ, సునిత, ప్రియాంక, కొన్నె దేవేందర్, రమేష్ బాబు, వి. గంగాధర్, హరి ప్రకాష్, ప్రశాంత్, వంశీ కృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లును నిరసిస్తూ ట్యాంక్ బండ్ పై ఆందోళన

### నిరసనలో పాల్గొన్న నగర ముస్లింలు



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసిన వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ముస్లింలు, ముస్లిం సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ ముస్లిం సంఘాలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్, లిబర్టీ మీదుగా ట్యాంక్ బండ్ మీదుగా నిర్వహించిన భారీ ర్యాలీలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టిఆర్ విగ్రహం వద్ద గల కుత్బాషాహి మస్జిద్ నుండి ముస్లింలు భారీ ర్యాలీగా బయలుదేరి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వక్ఫ్ చట్టంతో వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికి, ముస్లింల మనోభావాలను దెబ్బతీసేందుకే బీజేపీ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లు చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మొహబూబ్ అలీ, అలీం, షఫీ, ఖాదర్, హమీద్, పాషా, మన్నన్, ఉరూజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపిలకు వైద్య విజ్ఞానంపై సదస్సు



**పెబ్బేరు, ఏప్రిల్13 (నిఘా న్యూస్):** పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్యులకు సంఘ అధ్యక్షుడు కెఎం.భాష ఆధ్వర్యంలో జననీ హాస్పిటల్ యాజమాన్య డాక్టర్ల సౌజన్యంతో ఆర్ఎంపి లకు వారి విది నిర్వహణలో తోడ్పాటు అగు వైద్య విజ్ఞాన చికిత్సపై గ్రామీణ వైద్యులకు విజ్ఞాన అవగాహన సదస్సును ఆదివారం సంఘ భవనంలో నిర్వహించారు. ముందుగా సీనియర్ వైద్యులు కీర్తి శేషులు డా.కృష్ణుడు విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. జననీ హాస్పిటల్ చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.జయచంద్రా రెడ్డి,స్త్రీ వైద్య నిపుణులు డా.. ప్రియాంకా రెడ్డిలు మాట్లాడుతూ చిన్నపిల్లల వైద్యంలో అవసరమగు ఫోటో థెరపీ పసిరికలకు,పురిటి పిల్లలకు చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తి దాయకం

### రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం, ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెంలో దివంగత పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం, బాధాకరమని అన్నారు. పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య మనకు కనిపించనంతగా దూరమయ్యారని, వారు చేసిన పనులు కలకాలం గుర్తుండిపోతాయని అన్నారు. ప్రభుత్వ పక్షాన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన,స్థానిక శాసనసభ్యునిగా తన పక్షాన వనజీవి రామయ్య ఆత్మ శాంతించాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మనిషి జీవించినంత కాలం చేసిన మంచి పనులే వారిని చిరస్మరణీయులని చేస్తాయని మంత్రి తెలిపారు. వనజీవి రామయ్య చేపట్టిన కార్యక్రమాలు యావత్తు దేశ ప్రజలు గౌరవించే విధంగా చేశాయన్నారు. వనజీవి రామయ్య చెట్లను పెంచే కార్యక్రమాన్ని జీవిత కాలమంతా చేశారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నా, వాటన్నిటినీ అధిగమించి, కోటి మొక్కలకు పైగా నాటారని అన్నారు. వేలాది కోట్ల విత్తనాలను, వందలాది ఎకరాల్లో జీవం పోశారన్నారు. పచ్చదనాన్ని పెంచడానికి,ఆర్థిక పరిస్థితులు సహకరించక పోయిన, ఒక పూట తిన్నా,తినకపోయినా మొక్కలు పెంచాలని,మొక్కలతో వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ, వారి గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల అటవీ భూములు,ప్రభుత్వ భూములు,ఎక్కడైతే మొక్కను నాటొచ్చో,ఆ ప్రాంతాల్లో మొక్కలు నాటి, ప్రాంతాన్ని అద్భుతంగా పచ్చదనం చేశారని, పద్మశ్రీ అవార్డు అందుకున్నారని మంత్రి తెలిపారు. వనజీవి రామయ్యకు చిరకాల కోరికలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు.వాటన్నిటినీ పరిశీలించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి, వాటన్నిటిని నెరవేర్చుడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, రూరల్ తహశీల్దార్ రాం ప్రసాద్, కాంగ్రెస్ నేతలు తుళ్లూరు బ్రహ్మయ్య, హరినాథ్ బాబు, మద్ది మల్లారెడ్డి, కళ్లెం వెంకట్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, మద్ది కిషోర్ రెడ్డి, పంతుల్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, బోడా వెంకన్న, వెంపటి రవి, సురేష్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com